


# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 278 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 20 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## బడ్జెట్‌పై శాఖల వారీగా సమీక్షలు



- ఆదాయం, వ్యయం, నిధుల సమీకరణపై ఆర్థిక శాఖ కసరత్తు
- మేనిఫెస్టోలోని హామీల అమలే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయాలు

వివరాలు 2లో







## ఏకగ్రీవం కానున్న శాసనమండలి ఎన్నికలు

### గడువు ముగిసేలోపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు దాఖలు

### ఈ నెల 22న అధికారికంగా వెలువడనున్న ప్రకటన

హైదరాబాద్, జనవరి 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ శాసనమండలి ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి. గడువు ముగిసేలోపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో కాంగ్రెస్ తరఫున నామినేషన్లు దాఖలు చేసిన మహేశ్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్ ఎన్నిక ఖాయమైంది. 22వ తేదీన అధికారికంగా ప్రకటన వెలువడనుంది. గురువారం సాయంత్రంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి పూర్తైంది. కాంగ్రెస్ అభ్యర్థులుగా పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎన్ఎస్‌యూఐ

మిగతా 2 లో

## ఎస్సెస్సీ బోర్డు పేరుతో నకిలీ వెబ్‌సైట్లు

### తెలంగాణ విద్యాశాఖలో కలకలం రేపుతున్న ఉదంతం

### కొద్దిపాటి మార్పులతో నడుస్తున్న రెండు వెబ్సైట్లు

### సైబర్‌క్రైమ్ పోలీసులకు విద్యాశాఖ అధికారులు ఫిర్యాదు

తెలంగాణ బ్యూరో, జనవరి 19 (తీన్మార్ న్యూస్): అమాయకులను మోసం చేయడానికి రోజుకో రకంగా నేరగాళ్లు స్కెచ్లు వేస్తున్నారు. నకిలీ వెబ్సైట్లు తయారు చేసి అమాయకులను మోసం చేస్తున్నారు. నకిలీ వెబ్సైట్లతో వ్యక్తుల వ్యక్తిగత డేటాను, కార్డుల సమాచారాన్ని దొంగిలించే నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇలాంటి స్కామ్లు ప్రస్తుతం బాగా ఎక్కువయ్యాయి. తాజాగా

మిగతా 2 లో


DIRECTORATE OF GOVERNMENT EXAMINATIONS TELANGANA
Popularly Known as SSC Board

SSC PASS STUDENTS DATA (YEAR WISE)

Duplicate SSC Proforma | MNR Formats | TTC CERTIFI

Home | About US | Organisation and Services offered by Directorate | Contact Us

QUICK LINKS
- Organogram
- Website Note
- Services Offered by DGE
- Fee Particulars
- SSC Examinations Fee Particulars
- RTI Information
- INSTRUCTIONS AND PROFORMA FOR CORRECTION IN PRINTED NOMINAL ROLL SSC EXAMS 2024 NEW
- Time-table of SSC March 2024 NEW
- SSC March-2024 Examination Fee Revised Due Dates NEW

Welcome to Directorate of Government Examinations

Directorate of Government Examinations is an independent department functioning under ministry of Secondary Education, Government of Telangana. The Department is responsible for conducting the SSC/OSSC Public Examinations and a number of minor examinations as given below.

Major Examinations

DGE's office conducts SSC/OSSC examinations twice in a year. This is the major examination

In addition to major SSC Examinations, other Minor Examinations conducted by this office are

| | |
|---|---|
| D.El. Ed 1st Year Examinations | DPSE 1st Year Examinations |
| D.El. Ed 2nd Year Examinations | DPSE 2nd Year Examinations |
| C.L.I. Sc Examinations | Head Masters Accounts Test |
| Professional Advancement Test for Teachers | National Talent Search Examinations |
| Technical Certificate Course Examination | Technical TTC Examination |
| | LPT Exams (Telugu, Urdu, Hindi) |

## ఎస్సీల వర్గీకరణకు కేంద్ర కేబినెట్ సెక్రటరీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు

### ఈ నెల 23న జరగనున్న కార్యదర్శుల కమిటీ మొదటి సమావేశం



2

## రాముడి పేరుతో రాజకీయం చేయడం సరికాదు : మంత్రి పొన్నం

### రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2

## రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్గా ప్రొ. ఆర్ లింబాద్రి కొనసాగింపు

### ఈ మేరకు సీఎస్ శాంతికుమారి జీవో జారీ



.. వివరాలు 2లో



## ఆర్టీసీ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ఢీ

### ఢీకొన్న ఘటనలో పలువురు గాయాలు

2

## కాంగ్రెస్ హామీలను అమలు చేసేదాకా విడిచి పెట్టం : కేటీఆర్



2లో..

## ఈనెల 22న సెలవు ప్రకటించవల్సిందిగా ప్రభుత్వాలను కోరిన బండి

### ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు సెలవు ప్రకటించాలి



2

# ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించే కుట్ర

**అడ్డుకోకుంటే అసులకే మోసం వస్తుంది**

**తెలంగాణ ప్రయోజనాలకు భంగం వాటిల్లే ప్రమాదం**

**ప్రాజెక్టులను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వానిదే**

**తెలంగాణ ఉద్యమం జరిగిందే నీటి కోసం**

**మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**



తెలంగాణ బ్యూరో, జనవరి 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉద్యమం జరిగింది నీటి కోసమని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఉమ్మడి ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించే కుట్ర జరుగుతోందని దుయ్యబట్టారు. కెఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగిస్తే తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. జాతీయ ప్రాజెక్టు తెస్తామని ఢిల్లీకి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు ఉన్న ప్రాజెక్టులు అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు.నీళ్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టాలని సూచించారు. కెఆర్ఎంబికి అప్పగించాలన్న నిర్ణయాన్ని గతంలో తాము వ్యతిరేకించామన్నారు. కెఆర్ఎంబితో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటాయని తాము వాదించామని, అపెక్స్ కమిటీకి అప్పగించాలని తాము గట్టిగా చెప్పామన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు మంజూరు చేసే సమయంలోనే ప్రణాళిక సంఘం కొన్ని షరతులు పెట్టిందని, శ్రీశైలంలో 830 అడుగుల నీటిమట్టం నిర్వహించాలని సూచించింద న్నారు. ప్రాజెక్టుల అప్పగింతపై గతంలో తమ ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టిందని హరీష్ రావు వివరించారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు. నెలలోగా ఉమ్మడి ప్రాజెక్టులు కృష్ణా రివర్ మేనెజ్ మెంట్ బోర్డు పరిధిలోకి వెళతాయనే వార్తలు ఆందోళనకు గురిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. లేదంటే భవిష్యత్ తరాలు ఇబ్బంది పడాల్సి వస్తోందని అభిప్రాయ పడ్డారు.

తెలంగాణ ఉద్యమం చేసిందే నీళ్ల కోసం అని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. కేఆర్ఎంబీకి సంబంధించి గతంలో తమపై కూడా ఒత్తిడి వచ్చిందని ఆయన గుర్తుచేశారు. 264 మెగా వాట్స్ విద్యుత్ శ్రీశైలంలో ఉత్పత్తి చేసి సాగర్‌కు నీటిని విడుదల చేయాలని తాము కోరామని వివరించారు. ఆ సూచనలు పాటించకుంటే ప్రాజెక్టులు విలీనం చేయమని తేల్చి చెప్పామని వివరించారు. కెఆర్ఎంబికి ప్రాజెక్టులు అప్పగిస్తే రాష్ట్రానికి భారీ నష్టం జరుగుతుందని హరీశ్ రావు అంటున్నారు. హైడల్ పవర్ జనరేషన్‌లో స్వయం ప్రతిపత్తిని కోల్పోతామని వివరించారు. సాగర్ ఆయకట్టు దెబ్బ తింటుందని తెలిపారు. హైదరాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు తాగునీటి సమస్య ఏర్పడుతుందని వివరించారు. పాలమూరు రంగారెడ్డి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో కొత్త ప్రాజెక్టుల కోసం అడగాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ గతంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశాయని హరీశ్ రావు గుర్తుచేశారు. ఏడు మండలాలు ఏపీలో కలిపి సీలేరు ప్రాజెక్టును పక్క రాష్ట్రానికి అప్పగించారని ధ్వజమెత్తారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొట్టాయని విరుచుకుపడ్డారు. పోతిరెడ్డిపాడు ద్వారా గోదావరి డెల్టాకు నీటిని తరలిస్తే సాగర్ ఆయకట్టు దెబ్బ తింటుందని తెలిపారు. ప్రాజెక్టులు ఐఖీఓః చేతిలోకి వెళ్లకుండా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ప్రకటించారు. కాళేశ్వరంలో మేడిగడ్డ నుంచి ఇప్పుడు కూడా నీరు తెచ్చుకోవచ్చని హరీశ్ రావు సూచించారు. గోదావరిలో 5 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని వివరించారు. ఆ నీటిని లిఫ్ట్ చేసి రైతులకు సాగు నీరు అందించాలని కోరారు. కాళేశ్వరం పంప్ హౌజుల్లో మోటార్లను ఆన్ అండ్ ఆఫ్ సిస్టంలో నడుపుతున్నారని తెలిపారు. దీని వల్ల మోటార్లు త్వరగా పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. నిపుణుల సలహాలు తీసుకుని మోటార్లు నడపాలని సూచించారు. రాష్ట్రానికి జాతీయ ప్రాజెక్ట్ తీసుకొస్తామని ఢిల్లీ వెళ్లి, ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు.

# విడుదలైన యూజీసీ నెట్ డిసెంబర్ పరీక్ష ఫలితాలు



తెలంగాణ బ్యూరో, జనవరి 19 (తీన్మార్ న్యూస్): యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ డిసెంబర్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ %బస్త్రఎఅవ్.త్ఖ.ఖఎ.అఅ% వెబ్‌సైట్‌లో చూడవచ్చని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది. దేశంలోని యూనివర్సిటీల్లో లెక్చరర్‌షిప్ (అసిస్టెంట్‌ప్రొఫెసర్), జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం యూజీసీ నెట్ పరీక్షనుప్రతి ఏడాది రెండు సార్లు ఎన్‌టీఏ నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబర్ 6 నుంచి 19 వరకు మొత్తం 83 సబ్జెక్టులకుఆన్‌లైన్ విధానంలో పరీక్షను నిర్వహించింది. దేశవ్యాప్తంగా 9,45,918 మందిఅభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఈ నెల 3న ప్రాథమిక కీని విడుదలచేసింది.

# ఎస్సీల వర్గీకరణకు కేంద్ర కేబినెట్ సెక్రటరీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు

తెలంగాణ బ్యూరో, జనవరి 19 (తీన్మార్ న్యూస్): షెడ్యూల్డ్ కులాల (ఎస్సీలు) వర్గీకరణకు కేంద్ర కేబినెట్ సెక్రటరీ ఆధ్వర్యంలో సెక్రటరీల కమిటీని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు, మాదిగలు వంటి షెడ్యూల్డ్ కులాలు మరియు ఇతర సమూహాల ప్రయోజనాలను పరిరక్షించడానికి తీసుకోగల పరిపాలనా చర్యలను పరిశీలించడానికి క్యాబినెట్ కార్యదర్శి అధ్యక్షతన కార్యదర్శుల కమిటీని ఏర్పాటు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కమిటీ ఏర్పాటుపై ప్రధాని మోదీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ కమిటీలో హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సిబ్బంది మరియు శిక్షణ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, న్యాయ వ్యవహారాల శాఖ, సామాజిక న్యాయం, సాధికారత శాఖ కార్యదర్శులు ఉంటారు. కార్యదర్శుల కమిటీ మొదటి సమావేశం ఈ నెల 23న జరగనుంది. సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ కమిటీకి అవసరమైన మద్దతును అందిస్తుంది. షెడ్యూల్డ్ కులాలకు ఉద్దేశించిన రిజర్వేషన్, సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు షెడ్యూల్డ్ కులాల మధ్య సమానంగా లేవన్న అభిప్రాయాలు ఉన్నాయి. దీనితో మాదిగలతో సహా ఎస్సీలను ఉప-వర్గీకరణ కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటకతో సహా రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన వినతులను కేంద్ర ప్రభుత్వం స్వీకరించింది.

# ఆర్టీసీ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ఢీ

హనుమకొండ, జనవరి 19 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో పలువురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ల వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్నది. ములుగు – హనుమకొండ జాతీయ రహదారిపై ఎదురెదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు, ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. బస్సును ఢీకొని ఆయిల్ ట్యాంకర్ లోయలో పడిపోయింది. ములుగు నుంచి హనుమకొండకు ఆర్టీసీ బస్సు వెళ్తుంది. ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# కాంగ్రెస్ హామీలను అమలు చేసేదాకా విడిచి పెట్టం : కేటీఆర్

హైదరాబాద్, జనవరి 19 (తీన్మార్ న్యూస్): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నోటికి ఎంత వస్తే అంత అనుకుంటూ హామీలు ఇచ్చిందని అందుకే 420 హామీలను అమలు చేసేదాకా విడిచి పెట్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

# తెలంగాణలో బడ్జెట్‌పై శాఖల వారీగా సమీక్షలు

హైదరాబాద్, జనవరి 19 (తీన్మార్ న్యూస్): నూతన ప్రభుత్వంలో తెలంగాణలో బడ్జెట్ పై తీవ్ర కసరత్తు మొదలయింది. శాఖల వారీగా సమీక్షలు మొదలయ్యాయి. ఆదాయం, వ్యయం, నిధుల సమీకరణ, కేటాయింపులపై ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. శాఖల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. మార్పు నినాదంతో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పరిపాలనలో తన మార్క్ చాటుకుంటుంది. ఆరు గ్యారెంటీలు సహా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. ప్రజాదర్బర్ ఫిర్యాదులపై కేబినెట్ సబ్ కమిటీ, ధరణి పోర్టల్‌పై కోదండరెడ్డి కమిటీని ఏర్పాటు చేశారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అన్ని వనరులపై దృష్టి సారించింది. ఈ క్రమంలో 2024-25 వార్షిక బడ్జెట్‌పై ఫోకస్ పెట్టారు డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క. బడ్జెట్ ప్రతిపాదనల తయారీపై ఉన్నతాధికారులతో చర్చించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రెవిన్యూ, హౌజింగ్, ఐ అండ్ పిఆర్ శాఖల ఉన్నతాధికారులతో రివ్యూ నిర్వహించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో ఆయా శాఖలో అమలు చేసే కార్యక్రమాలు, పథకాలు, నిర్వహణ వ్యయంపై ఆరా తీశారు. స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, శ్రీనివాసరాజు, ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ అశోక్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాఖల వారీగా ఆదాయ, వ్యయాలపై సమీక్ష నిర్వహించారు భట్టి విక్రమార్క. సీతక్క. దామోదర రాజనర్సింహా, 20న కోమటి రెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు, 22న ఉత్తమ్ కుమార్ రెడ్డి, 23న పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావులతో వారి వారి శాఖలకు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షలుంటాయి. ఇక ఇక సీఎం రేవంత్ రెడ్డి ఆధీనంలో వున్న శాఖలపై 24, 25, 27 తేదీల్లో రివ్యూ వుంటుంది. రోజుకు నాలుగు శాఖల చొప్పున రివ్యూలు వుంటాయి. ఆరుగ్యారెంటీలు ఎన్నికల మేనిఫెస్టోకు అనుగుణంగా ప్రతీ శాఖ నుంచి అందిన ప్రతిపాదనలను ఆర్థిక శాఖ పరిశీలిస్తోంది. విధివిధానాలు, నిధుల కేటాయింపు, నిధుల సమీకరణపై ప్రధానంగా దృష్టి సారించారు. ఇలా అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహించి ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# రాముడి పేరుతో రాజకీయం చేయడం సరికాదు : మంత్రి పొన్నం

**శ్రీరాముడు అందరివాడని, కొందరి వాడు అన్నట్లుగా బీజేపీ ప్రచారం**

హైదరాబాద్, జనవరి 19 (తీన్మార్ న్యూస్): శ్రీరాముడు అందరివాడని, కొందరి వాడు అన్నట్లుగా బీజేపీ ప్రచారం చేయడం సరికాదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాముడి గుడి పేరుతో బీజేపీ రాజకీయం చేయడం ఆపాలని మంత్రి సూచించారు. పవిత్ర కార్యాన్ని రాజకీయాలకు వాడుకోవడం మంచిపద్ధతి కాదన్నారు. ఆలయ నిర్మాణం పూర్తి కాకుండానే ప్రాణ ప్రతిష్ఠ చేయడమేంటని ప్రశ్నించారు. రామాలయం ప్రాణప్రతిష్ఠ ప్రధాని మోదీ చేయడాన్ని పీఠాధిపతులే వ్యతిరేకించారని గుర్తు చేశారు. రాములవారి అక్షతల పేరుతో బియ్యం సంచులు ఇస్తున్నారని ఆక్షేపించారు. మళ్లీ గెలుస్తామో..తిరుగుబాటు వస్తుందో కాలమే నిర్ణయిస్తుందన్నారు. మహిళకు ఉచిత బస్సు సౌకర్యం వద్దంటూ కొందరు పిల్ వేయడం సరికాదన్నారు.

# ఎస్సెస్సీ బోర్డు పేరుతో నకిలీ వెబ్‌సైట్లు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ విద్యాశాఖలో నకిలీ వెబ్సైట్ల ఉదంతం కలకలం రేపుతుంది. యూఆర్ఎల్లో కొద్దిపాటి మార్పులతో రెండు వెబ్సైట్లు నడుస్తున్నాయి. దీంతో అప్రమత్తమైన విద్యాశాఖ అధికారులు, నకిలీ వెబ్సైట్లతో అసలైన బోర్డు వెబ్సైట్కు ఇబ్బందులున్నాయని, వెంటనే వాటిని తొలగించాలని సీసీఎస్ సైబర్క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో మార్చి, ఏప్రిల్లో పదోతరగతి పరీక్షల నిర్వహణకు ఎస్సెస్సీ బోర్డు సన్నాహాలు చేస్తోంది. దీంతో విద్యార్థులకు సంబంధించిన సమాచారాన్ని www.bse.telangana.gov.in వెబ్సైట్ ద్వారా సేకరిస్తోంది. ఈ వెబ్సైట్ను జిల్లా విద్యాధికారులు, సెకండరీ స్కూల్స్ హెడ్స్ వినియోగిస్తున్నారు. ఎస్ఎస్సీ బోర్డుకు సంబంధించి కంప్యూటర్ పనుల పర్యవేక్షణ బాధ్యతను సికింద్రాబాద్లోని మ్యాగ్నటిక్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో బోర్డు అసలైన వెబ్సైట్లను పోలినట్లు రెండు (https://bsetelangana.co.in, https://www.bsetelanganagov.in) నకిలీ వెబ్సైట్లను ఆ సంస్థ గుర్తించింది. ఈ విషయాన్ని బోర్డు అధికారులకు తెలిపింది.

ఈ విషయాన్ని సీరియస్గా తీసుకున్న డైరెక్టర్ అఫ్ ఎగ్జామినేషన్ విభాగం డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్రావు సీసీఎస్ సైబర్క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నకిలీ వెబ్సైట్లను తొలగించి, నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ వెబ్సైట్ల సృష్టి వెనుక ఇంటర్మీడియట్, ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల పాత్రపై సైబర్క్రైమ్ పోలీసులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్గా ప్రొ. ఆర్ లింబాద్రి కొనసాగింపు

హైదరాబాద్, జనవరి 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్గా ప్రొఫెసర్ ఆర్ లింబాద్రిని కొనసాగిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. అదేవిధంగా వైస్ చైర్మెన్గా వి. వెంకటరమణను కూడా కొనసాగిస్తున్నట్టు స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జనవరి 18న జీవోనెంబర్ 96ను విడుదల చేశారు. ఉన్నత విద్యామండలి ఇన్చార్జి ఛైర్మన్గా 2021 ఆగస్టు 25 నుంచి ఆచార్య లింబాద్రి కొనసాగగా.. 2023 జూన్ 26 నుంచి రెగ్యులర్ ఛైర్మన్గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన్ను మూడేళ్లపాటు పదవీలో కొనసాగాలని గత జూన్లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.



రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన రేవంత్రెడ్డి రాష్ట్రంలోని 54 కార్పొరేషన్ల చైర్మెన్లు, వైస్ చైర్మెన్లు, సభ్యులను తొలగిస్తూ డిసెంబరు 10న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అందులో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ వి వెంకటరమణను కూడా తొలగిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్లు 16,17ను విడుదల చేసింది. అయితే ఎంసెట్ సహా పలు ప్రవేశ పరీక్షలు నిర్వహించాల్సి ఉండటంతో పునరాలోచనలో పడిన సర్కార్ మళ్లీ వారే కొనసాగాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి విద్యాశాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలోనూ లింబాద్రి పాల్గొన్నారు. కానీ ఆయన కొనసాగింపునకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వులు రాకుండానే ఆయన పాల్గొనడంపై విద్యాశాఖ వర్గాల్లో అనుమానాలు వ్యక్తమయ్యాయి. గతనెల పదో తేదీ నుంచి ఇప్పటి వరకు ఉన్న ఉత్కంఠకు తెరపడింది. గతంలలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి, వైస్ చైర్మెన్ వెంకటరమణను తొలగిస్తున్నట్టు జారీ చేసిన జీవోలను తొలగిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్పష్టం చేశారు.

# ఈనెల 22న సెలవు ప్రకటించవల్సిందిగా ప్రభుత్వాలను కోరిన బండి

తెలంగాణ బ్యూరో, జనవరి 19 (తీన్మార్ న్యూస్): అయోధ్య రామ మందిరం సందర్భంగా ఈనెల 22న సెలవు ప్రకటించమని బీజేపీ నేత బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు సెలవు ఇవ్వాలని అన్నారు. శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కోసం దేశమంతా ఎదురు చూస్తున్నారని, ఇంతటి దైవకార్యాన్ని రాజకీయం చేయొద్దని చెప్పారు బండి సంజయ్. శ్రీరాముడు బిజెపికి మాత్రమే దేవుడు కాదని బిజెపికి మాత్రమే అన్నట్టు వివాదాస్పదం చేయడం సరికాదని చెప్పారు బండి సంజయ్. అటు ఏపీ లో కూడా సెలవుని ప్రకటించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అయితే జనవరి 22 నయోధ్య రాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా పలు రాష్ట్రలు సెలవు ప్రకటించిన విషయం మనకి తెలుసు బండి సంజయ్ దైవకార్యాన్ని చెయ్యొద్దు సెలవుని ప్రకటించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు మరి రాష్ట్ర ప్రభుత్వం ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి.

# ఏకగ్రీవం కానున్న శాసనమండలి ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ నామినేషన్‌లు దాఖలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్‌రెడ్డికి వాటిని సమర్పించారు. ఎమ్మెల్సీ స్థానాల కోసం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు మాత్రమే నామినేషన్‌లు వేయడంతో ఎన్నిక లాంఛనం కానుంది. శాసనసభ ఎన్నికల్లో గెలిచిన కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డిలు తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలను నిర్వహిస్తున్నారు. 19వ తేదీన నామినేషన్ల పరిశీలన జరగనుంది. 22వ తేదీ సాయంత్రం 3 గంటల వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఆ తర్వాత ఎన్నికల సంఘం అనుమతితో ఫలితాలను వెల్లడిస్తారు. జనవరి 29న రెండు స్థానాలకు పోలింగ్ జరగాల్సి ఉండగా ఒక్కో స్థానానికి ఒక్కరు మాత్రమే నామినేషన్ వేయడంతో ఎన్నిక ఏకగ్రీవం కానుంది.

# భువనగిరి మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలు

**– దరఖాస్తులు, కరపత్రంను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనీల్ కుమార్ రెడ్డి**



భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 19(తీన్మార్ న్యూస్): భువనగిరి పట్టణంలో ని స్థానిక రహదారి బంగ్లా లొ ప్రభుత్వ మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల భువనగిరి నందు ప్రవేశాలకు సంబంధించి అడ్మిషన్ కరపత్రంను శుక్రవారం రోజున భువనగిరి శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలను మైనారిటీ విద్యార్థులు తప్పక వినియోగించుకోవాలని, సూచించారు. భువనగిరి నందు బాలురకు ఉచిత విద్య, హాస్టల్ వసతి ఉందని, గత కొన్ని సంవత్సరాలుగా మంచి ఫలితాలు సాధించి, గుర్తింపు పొందింది అని కార్పొరేట్ స్థాయిలో విద్యా వసతులు ఉన్న భువనగిరి మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి గాను ఫిబ్రవరి 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ గంద్ర శ్రీకాంత్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ హమీద్ పాషా, వార్డెన్ షానూర్ బాబా, వేదప్రకాష్, రహమత్ ఆలీ, మైనారిటీ నాయకులు మజర్, అబేద్ ఆలీ,తంగళ్లపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బిస్కుంట్ల సత్యనారాయణ, దేవరకొండ నర్సింహచారి, చిక్కుల వెంకటేష్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరేణి ప్రాథమిక పాఠశాలకి మైక్ సెట్ బహుకరణ



రామన్నపేట, జనవరి 19(తీన్మార్ న్యూస్): మండలంలోని కక్కిరేణిలో అగ్రికల్చర్ ఎంప్లాయిస్ మిత్రులు ముసోజు నరేష్, బెజ్జంకి శివకుమార్, కన్నెబోయిన నరేష్ సహాయంతో ప్రాథమిక పాఠశాలలో ప్రతి నిత్యం విద్యార్థులకు ప్రార్థన, ఇతర పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడి ఉన్న మైక్ సెట్ ను ఈరోజు స్కూల్ కి బహుకరించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.కనక సేన తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఉన్న ఊరిలో ఉన్న బడిని ఉన్నంతలో తమ బాధ్యతగా బడికి కావలసిన కనీస సౌకర్యాలు తీర్చడంలో అగ్రికల్చర్ ఎంప్లాయిస్ యువకులు ముందుకు రావడం అభినందనీ యమని, ప్రైవేట్ పాఠశాల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం గ్రామ యువకులుగా ముందుకు వచ్చి అనేక అవకాశాలు కల్పించుటలో మీవంతుగా వివిధ రకాల సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, గణేష్, యోగితా బాలీ, సామాజిక కార్యకర్త వేముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షిత పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**– హనుమంతు కే. జెండగే**





భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 19(తీన్మార్ న్యూస్): అక్షిత జాతీయ దినపత్రిక 2024 సంవత్సర నూతన క్యాలెండర్‌ను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగేలా పని చేయాలన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో అక్షిత జాతీయ దినపత్రిక ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షిత జాతీయ దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ముత్యాల రమేష్, వివిధ మండలాల రిపోర్టర్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ కేసరి దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**– హనుమంతు కే. జెండగే**



భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 19(తీన్మార్ న్యూస్): తెలంగాణ కేసరి దినపత్రిక 2024 సంవత్సర నూతన క్యాలెండర్‌ను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగేలా పని చేయాలన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో తెలంగాణ కేసరి దినపత్రిక ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కేసరి దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జి శ్రీనివాస్, మండల రిపోర్టర్ శివ, వివిధ మండలాల రిపోర్టర్ లు పాల్గొన్నారు.

# కుదరని ఏకాభిప్రాయం... అవిశ్వాసానికి జాప్యం

భువనగిరి :భువనగిరి పురపాలకులపై ప్రకటించిన అవిశ్వాసంపై మూడు పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. సమావేశానికి తేదీని ఖరారు చేయాలని కలెక్టర్‌ను కలవాలన్న నిర్ణయంపై మూడు పార్టీల నాయకులు వేర్వేరుగా సమావేశాలు నిర్వహిస్తుండటంతో అడుగు ముందుకు పడటం లేదు. పురపాలక కార్యవర్గంలో 35 మంది కౌన్సిలర్లు ఉన్నారు. భారాసకు 20 మంది, కాంగ్రెస్‌కు తొమ్మిది, భాజపాకు ఆరుగురు ఉన్నారు. ప్రస్తుతం భారాసలోని 15 మంది అసమ్మతిని ప్రకటిస్తూ మరో తీర్మానం లేఖపై సంతకాలు చేశారు. వీరికి తోడుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన తొమ్మిది మంది కౌన్సిలర్లు సంతకాలు చేశారు. భాజపా కౌన్సిలర్లు సంతకాలు చేయనప్పటికి నలుగురు కౌన్సిలర్లు ఈ ప్రక్రియకు మద్దతు తెలిపేందుకు ముందుకు వచ్చారని తెలిసింది. భారాస, కాంగ్రెస్, భాజపాల మధ్య పదవుల పంపకంపై ఏకాభిప్రాయం కుదరడం లేదని తెలిసింది. పదవులకు పేర్లు ఖరారైతేనే అవిశ్వాసం ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస అసంతృప్త కౌన్సిలర్లు, కాంగ్రెస్ కౌన్సిలర్లు కలిస్తే 24 మంది అవుతున్నారు. భారాసలో ఛైర్మన్ పదవిని ఆశిస్తున్న వారికి తాము ఎలా మద్దతు ఇస్తామని కొందరు కాంగ్రెస్ కౌన్సిలర్లు, అధినాయకులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. భారాసకు మద్దతు ఇచ్చి అధికారంలో ఉన్న తాము ఎలా తలెత్తుకుని తిరగాలని కొందరు కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తుండటంతో ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో మూడుసార్లు చర్చలు జరిపినప్పటికి ఎమ్మెల్యే ఏ నిర్ణయం తీసుకోలేదని తెలిసింది. వారిని గద్దె దించిన తదుపరి రెండు పదవులపై నిర్ణయం తీసుకుందామని గురువారం జరిగిన సమావేశాల్లో అన్ని పార్టీల కౌన్సిలర్లు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## యూరియా విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏవో దీప్తి



ఆలేరు, జనవరి 19(తీన్మార్ న్యూస్): ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గొలనుకొండలో ఏర్పాటుచేసిన యూరియా విక్రయ కేంద్రాన్ని శుక్రవారం మండల వ్యవసాయ అధికారిని దీప్తి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి స్టాక్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూరియా గోదాం ఇంచార్జ్ మధు తదితరులున్నారు.

# హైవే ఎక్కితే టోల్ చెల్లించాల్సిందే..!



చౌటుప్పల్ : జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) వివిధ రాష్ట్రాల మధ్య హైవేలు, ఎక్స్‌ప్రెస్ హైవేలను నిర్మిస్తుంది. రోడ్డు నిర్మాణ బాధ్యతను ప్రైవేట్ గుత్తేదారు సంస్థల సాయంతో చేపట్టి రహదారుల నిర్మాణానికి చేసిన ఖర్చును వాహనదారుల నుంచి టోల్ రూపంలో వసూలు చేయిస్తుంది. కొన్నేళ్ల పాటు చేస్తున్న టోల్ వసూళ్లలో పారదర్శకత తీసుకొచ్చేందుకు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోంది. 2019 డిసెంబరు 15 కంటే ముందు పూర్తిగా నగదు చెల్లింపు పద్ధతిలోనే టోల్ వసూళ్లు జరిగేవి. డిసెంబరు 15 నుంచి ఫాస్టాగ్ విధానాన్ని ఎన్‌హెచ్‌ఏఐ అమల్లోకి తీసుకొచ్చింది. టోల్‌బూత్ వద్దకు వాహనం రాగానే అక్కడి సెన్సార్ పది సెకన్లలోపు ఫాస్టాగ్‌ను స్కాన్ చేస్తే చెల్లింపులు ఆన్‌లైన్‌లో జరిగేవి. ఫాస్టాగ్ లేని వారు అప్పట్లో టోల్‌బూత్ చివరి మార్గంలో వెళ్లి నగదు చెల్లించేవారు. 2020 మే 20 నుంచి ప్రతి వాహనానికి ఫాస్టాగ్ నిబంధనను ఎన్‌హెచ్‌ఏఐ తప్పనిసరి చేసింది. లేకుంటే అదనపు రుసుం చెల్లించాల్సి ఉంటుందని ఉత్తర్వులు తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వ చర్యతో టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ చాలా వరకు తగ్గింది. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై చౌటుప్పల్ మండలంలో పంతంగి, కేతేపల్లి మండలంలో కొర్లపహాడ్, హైదరాబాద్–భూపాలపట్నం జాతీయ రహదారిపై బీబీనగర్ మండలంలో గూడూరు టోల్‌ప్లాజా ఉంది. గూడూరు టోల్‌ప్లాజా వద్ద 98 శాతం, విజయవాడ హైవే టోల్‌ప్లాజాలపై 99 శాతం ఫాస్టాగ్ విధానం ప్రస్తుతం అమలులవుతోంది. వీటి మీదుగా వెళ్లిన వాహనదారులే టోల్ రుసుంలు చెల్లించేవారు. ఇక నుంచి అలా కాదు. జాతీయ రహదారిపై ప్రయాణించే వారందరూ కిలోమీటర్ల దూరం బట్టి టోల్ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి 273 కిలోమీటర్లు ఉండగా.. జీఎమ్మార్ గుత్తేదారు సంస్థ పర్యవేక్షణలో దండుమల్కాపురం నుంచి నందిగామ వరకు 181 కిలోమీటర్లు ఉంటుంది. తెలంగాణలో పంతంగి, కొర్లపహాడ్, ఏపీలో చిల్లకల్లు వద్ద టోల్‌ప్లాజాలు నిర్మించారు. హైదరాబాద్ నుంచి వచ్చే ప్రయాణికులు చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద జీఎమ్మార్ టోల్ రోడ్డులోకి ప్రవేశిస్తారు. సంస్థాన్ నారాయణపురం, మునుగోడు, చండూరు, మర్రిగూడ, వలిగొండ, రామన్నపేట మండలాలకు వెళ్లే ప్రయాణికులు చౌటుప్పల్ వరకు 13 కిలోమీటర్లు, పంతంగి టోల్‌ప్లాజా ముందు ఉన్న ఆరెగూడెం, పంతంగి గ్రామాలకు వెళ్లే వారు 19 కిలోమీటర్లు ఉచితంగానే ప్రయాణిస్తారు. ఈ ఒక్క మార్గంలోనే రోజూ సుమారు ఇలా రెండు వేల మంది వాహనదారులు ఉంటారు. హైవే మొత్తం పరిశీలిస్తే ఇంకా ఎక్కువగా ఉంటారు.

# కంది సాగు తగ్గె.. పప్పు ధర పెరిగె

## కందిపప్పు ఇప్పుడు రూ.200



భానుపురి మార్కెట్‌లో కందిపప్పు ధరలు మండిపోతున్నాయి. సామాన్యులు కొనుగోలు చేసి వండుకోలేని పరిస్థితి నెలకొంది. కనీసం వారానికోసారైన వండుకునేందుకునే ఆసక్తి చూపడం లేదు. రెండేళ్ల క్రితం కిలో రూ.120కి లభించిన కందిపప్పు ఇప్పుడు రూ.200లకు చేరుకుంది. సరకులు తెచ్చుకునేందుకు దుకాణానికి వెళ్లే వారు కంది పప్పు ధరను అడిగి తీసుకుంటున్నారు. ఎక్కువ ఉండటంతో సరకుల జాబితాలోంచి దాన్ని తొలగిస్తున్నారు. జిల్లాలో కందిసాగు ఏటా తగ్గుతోంది. గత ఏడాది జిల్లా వ్యాప్తంగా 2,969 ఎకరాల్లోనే పండించారు. ఈసారి రైతులు 2,374 ఎకరాల్లో సాగు చేశారు. అంటే 595 ఎకరాల్లో సేద్యం తగ్గింది. గోదావరి, మూసీ, సాగర్ నీరు పుష్కలంగా ఉండటంతో రైతులు ఎక్కువగా వరి వైపు మొగ్గుచూపుతున్నారు. అలాగే అంతర పంటగా పండించే కందిని తగ్గించేశారు. దీంతో ఉత్పత్తి తగ్గి ధర పెరుగుదలకు కారణమవుతోంది. మార్కెట్‌లోనూ కందులకు ధర క్వింటాకు రూ.9వేలకు పైగా పలుకుతోంది. కొన్నిసార్లు గరిష్ఠంగా రూ.11వేలు పలికిన సందర్భాలు కూడా ఉన్నాయి. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో ఎక్కువగా డిమాండ్ ఉండటంతో ఆయా ప్రాంతాలకు స్థానికులు వ్యాపారులు కందిపప్పు నిల్వ చేసి రవాణా చేస్తున్నారు. ప్రస్తుతం పప్పులతో పాటు కూరగాయల ధరలూ మండిపోతున్నాయి. చలి తీవ్రత కారణంగా దిగుబడి తగ్గడం, దూరప్రాంతాల నుంచి రవాణా భారం కావడంతో కూరగాయల కొరత ఏర్పడింది. ఫలితంగా వాటి ధరలు పెరగటంతో సామాన్యులకు భారంగా మారింది. ఇటు కూరగాయలు, అటు పప్పు వెలలు ఆకాశాన్నంటడంతో వంటకాలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలో ఏటా కంది సాగు తగ్గుతోంది. దీంతో పప్పు ధరలు పెరుగుతున్నాయి. గతంలో పదెకరాలున్న రైతు కనీసం మూడెకరాల్లో కందులు పండించే వారు. ప్రస్తుతం నీరు సమృద్ధిగా ఉండటంతో వరి సాగు వైపు మొగ్గుచూపుతున్నారు.

# మన బస్సులు భద్రమేనా..?



మిర్యాలగూడ:ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగింది. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులన్నీ అతివలతో ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. అధిక బరువు కారణంగా బస్సు నియంత్రణ అదుపుతప్పొచ్చని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కొత్త పల్లెవెలుగు బస్సులు రాకపోవడంతో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని కాలం చెల్లిన బస్సులను సైతం నడుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటివల్ల ప్రమాదాలు తలెత్తితే ప్రాణాపాయం జరిగే అవకాశం ఉంటుంది. సాధారణంగా బస్సును డిపో నుంచి బయటకు తీసే సమయంలో మెకానికల్ ఇంజినీర్ పరిశీలించి ఏమైనా సమస్యలుంటే మరమ్మతులు చేయిస్తారు. టైర్లతో పాటు బస్సులోని నట్లు, బోల్టులన్నీ బిగించి పంపిస్తారు. డ్రైవర్ కూడా సరిచూసుకుంటారు. తిరిగి డిపోలోకి వచ్చే సమయంలో డ్రైవర్లు గుర్తించిన సమస్యలను ప్రత్యేకంగా చెబుతారు. వీటికి రాత్రి విధుల్లో ఉండే మెకానిక్ సిబ్బంది సరిచేయాలి. ఆర్టీసీ అధికారులు ప్రతి నెలా అద్దె బస్సుల సామర్థ్యాన్ని తనిఖీ చేస్తారు. వారి సలహాల మేరకు వాటి యజమానులు బయట మరమ్మతులు చేయించుకోవాలి. నెలకోసారి మాత్రమే తనిఖీలు చేపట్టడంతో వాటి భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా డిపోలో వంద బస్సులుంటే 32 మంది మెకానిక్‌లు, ఒక్కో మెకానిక్‌కు ఒక సహాయకుడు ఉండాలి. కొన్నేళ్లుగా ఆర్టీసీలో నూతన నియామకాలు చేపట్టకపోవడంతో మెకానిక్‌ల సంఖ్య భారీగా తగ్గింది. ఇటు బస్సుల సంఖ్య సైతం తగ్గినందున సరిపడా మెకానిక్‌లున్నట్లు అధికారులు చెబుతున్నారు. మిర్యాలగూడ డిపోలో మొత్తం 106 బస్సులు ఉండగా.. 34 మంది మెకానిక్‌ల అవసరం. కానీ, 19 మంది మాత్రమే ఉన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని డిపోల్లో ఇదే పరిస్థితి నెలకొంది. సహాయకులుగా అప్రెంటిస్‌లను నియమిస్తున్నా.. సరిపడా వేతనాలు ఇవ్వకపోవడంతో వారు విముఖత చూపుతున్నట్లు సిబ్బంది ఆరోపిస్తున్నారు. వరంగల్–కరీంనగర్ జాతీయ రహదారిపై ఆదివారం హుజూరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు వెనుక చక్రాలు ఊడిపోయాయి. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోయినప్పటికీ ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. 2021 జులై 21న యాదాద్రి భువనగిరి జిల్లా కాటేపల్లిలో ఆర్టీసీ బస్సు వెనుక చక్రాలు ఊడిపోయాయి. ఆ బస్సులో 40 మంది ప్రయాణికులుండగా.. డ్రైవర్ అప్రమత్తతో ముప్పుతప్పింది. కాలం చెల్లిన బస్సు కావడంతోనే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు వాపోయారు.

# ముంచుతున్న పొగమంచు



సూర్యాపేట:శీతాకాలంలో తెల్లవారు జాము నుంచి పొగమంచు దట్టంగా కమ్మేస్తోంది. రోడ్లపై వాహనదారులకు ఇది తీవ్ర ప్రమాదకరంగా మారుతోంది. ఇటీవల వరుసగా విద్యాసంస్థలు, కార్యాలయాలకు సెలవులు రావడంతో చాలా మంది ప్రయాణాలు చేపడుతున్నారు. పొగ మంచులో వాహనాలు కనిపించక పరస్పరం ఢీకొని రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. నిడమనూరు మండలం వేంపాడు సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన రెండు వేర్వేరు దుర్ఘటనల్లో ఆరుగురి మృతిచెందారు. ఇందుకు పొగమంచు కారణమని పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. గతంలోనూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇలాంటి రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకొని వందల సంఖ్యలో మృత్యువాత పడ్డట్లు పోలీసులు పేర్కొంటున్నారు. సాధారణ సమయాల్లోనూ రాదారి ప్రమాదాలు తెల్లవారు జామున అధికంగా చోటుచేసుకుంటున్నాయని వివిధ సర్వేల ద్వారా వెల్లడవుతున్న నేపథ్యంలో ఆ వేళల్లో వాహనదారులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు.. తెల్లవారుజామున 4 నుంచి ఉదయం 7 గంటల వరకు జరుగుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనులు జరిగే సమయంలో రైతులు, కూలీలు అపసవ్య దిశలో వెళ్లడం, పశువులు, రోజూవారి వాహనాలు వెళ్తుండటం ప్రమాదాలకు కారణమవుతున్నాయి. పండగల సమయాల్లో అర్ధరాత్రి దూర ప్రయాణాలు చేసేవారు, లారీల డ్రైవర్లు నిద్రలేమితో వాహనాలు నడపడం వల్ల అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు పేర్కొంటున్నారు. తెల్లవారు జామున ప్రయాణాలు మానుకుంటే మంచిది. ఆ సమయంలో వాహన చోదకులు నిద్రలేమితో అలసిపోయి ఉంటుండటంతో ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువ. వేకువ జామున రోడ్డుపై ట్రాఫిక్ తక్కువగా ఉండటంతో వేగంగా వెళుతుంటారు. పొగ మంచు కారణంగా దగ్గరకు వచ్చే వరకు ఎదురుగా వచ్చే వాహనాలు, వ్యక్తులు కనిపించరు. దీంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఉంటాయి. పొగమంచు తొలగే వరకు వాహనానికి లైట్లు వేసుకొని వెళ్లాలి. పార్కింగ్ లైట్లనూ విధిగా వేస్తే వెనుక నుంచి వచ్చే వాహనదారులు అప్రమత్తంగా ఉంటారు.

# నష్టం కొండంత.. పరిహారం గోరంత..!

కాకినాడ: జిల్లాలో మిగ్‌జాం తుపాను మిగిల్చిన పంట నష్టం రైతులను కుంగదీసింది. వ్యవసాయ, ఉద్యాన పంటలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. వీటికి నష్టపరిహారం చెల్లింపునకు చేపట్టిన గణనలో మాత్రం ఆ మేరకు నష్టాన్ని గుర్తించలేదు. 32,124 ఎకరాల్లో మాత్రమే నష్టం వాటిల్లినట్లు అధికారులు లెక్కలు తేల్చారు. 21 మండలాల పరిధిలో 27,980 మంది రైతులు నష్టపరిహారానికి అర్హులని తేల్చారు. వీరికి రూ.21.89 కోట్లు పరిహారం చెల్లింపునకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. తుపాను తగ్గిన వారం రోజులు తర్వాత జిల్లాలో పంట నష్టాన్ని లెక్కించారు. ఈ నెల 11 నుంచి 18 వరకు క్షేత్రస్థాయిలో అధికార బృందాలు పర్యటించాయి. 33 శాతం కన్నా ఎక్కువ నష్టం జరిగిన పంటలకే పరిహారం వర్తించేలా ప్రతిపాదనలు తయారు చేశారు. తొలుత జిల్లా వ్యాప్తంగా 49,400 ఎకరాల్లో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. దీనికి రూ.36 కోట్ల మేర పరిహారం ఇవ్వాలని ప్రతిపాదించారు. తర్వాత పంట నష్టాలు లెక్కించి 414 ఆర్బీకేల్లో ఈ నెల 22న జాబితాలు ప్రదర్శించారు. ఈ నెల 26 వరకు దీనిపై అభ్యంతరాలు సేకరించారు. అనంతరం వ్యవసాయ పంట నష్టాలను రూపొందించారు. ఇందులో నష్టం తగ్గిపోయింది. దీని ప్రకారం వరి పంటకు 31,045 ఎకరాల్లో నష్టం సంభవించగా 26,905 మంది రైతులకు రూ.21.37 కోట్ల పరిహారానికి ప్రతిపాదించారు. 1,079 ఎకరాల్లో పొగాకు, ప్రత్తి, మొక్కజొన్న, అపరాలు పంటలు దెబ్బతినగా 1,075 మంది రైతులకు రూ.52 లక్షలు పరిహారం ఇవ్వాలని



ప్రతిపాదనలు పంపారు. తాజాగా ప్రతిపాదనలను పరిశీలిస్తే.. 18వేల ఎకరాల్లో పంట నష్టం తగ్గింది. దీనిపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగ్‌జాం తుపానుకు జిల్లాలో 3,920 ఎకరాల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా వేశారు. 4,685 మంది రైతులకు రూ.3.05 కోట్లు పరిహారం చెల్లించాలని ప్రతిపాదించారు. ఈ జాబితాలను ఆర్బీకేలో ప్రదర్శించి అభ్యంతరాలు స్వీకరించారు. వరుస సెలవులు రావడంతో ఇంకా లెక్క తేల్చలేదు. ఒకటి, రెండు రోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం ఉందని జిల్లా ఉద్యాన అధికారి నేతల మల్లికార్జునరావు 'న్యూస్‌టుడే'కు చెప్పారు. అనంతరం నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని చెప్పారు.

# కొవిడ్ వార్డులో వసతుల్లేవ్..



రాజమహేంద్రవరం : ఓపక్క క్రమంగా కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి.. మరోపక్క వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు సరైన చర్యలు కానరావడం లేదు. రాజమహేంద్రవరం సర్వజన ఆసుపత్రికి కొవిడ్ లక్షణాలతో వస్తున్న వారి సంఖ్య క్రమేణా పెరుగుతుండటం.. దానికి తగ్గట్లు అధికారులు చర్యలు చేపట్టకపోవడం కలవరపెడుతోంది. వస్తున్న రోగులకు ర్యాపిడ్ పరీక్షలు చేసి పాజిటివ్ వచ్చిన వారి నమూనాలు నేటికీ కాకినాడలోని ఆర్టీపీసీఆర్ ల్యాబ్‌కే పంపుతున్నారు. ఆసుపత్రిలో ల్యాబ్ ఉన్నా కిట్లు, రీఏజెంట్లు లేక నేటికీ అందుబాటులోకి రాలేదు. ఓపీ ద్వారా వస్తున్న వారికి ర్యాపిడ్‌లో పాజిటివ్ వచ్చినా ఎలాంటి పర్యవేక్షణ ఉండటం లేదు. సోమవారం ముగ్గురికి, మంగళవారం మరో ఇద్దరికి పాజిటివ్ వచ్చింది. ఆసుపత్రి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వారు బయటికెళ్లిపోయి వ్యాప్తికి కారణమయ్యే ప్రమాదం లేకపోలేదు. జీజీహెచ్ అవుట్‌పోస్టు పోలీసుస్టేషన్ పక్కన ఉన్న వార్డును కొవిడ్ వార్డుగా కేటాయించారు. కొత్త భవనాల నిర్మాణంలో భాగంగా ఈ భవనాన్ని తొలగించాల్సి ఉంది. దీంతో ఇందులో ఉన్న పడకలు, వసతులన్నీ తొలగించారు. ఓ పక్క సిమెంటు బస్తాలు నిల్వ ఉంచుతున్నారు. కొవిడ్ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు హడావుడిగా దీనినే మళ్లీ నామమాత్రంగా సిద్ధం చేశారు. మొత్తం వార్డులో పది పడకలు ఉంటే నాలుగే ఫ్యాన్లు అమర్చారు. మరుగుదొడ్ల సదుపాయం సరిగా లేదు. ఆక్సిజన్‌కు సంబంధించి సెంట్రల్ పైపులైను వ్యవస్థ అన్ని పడకలకు లేదు. ఇప్పటికే ఆ వార్డులో ఇద్దరు రోగులు చికిత్స పొందుతున్నారు. ఆ వార్డు ఆసుపత్రి ప్రాంగణానికి దూరంగా ఉంటుంది. రోగులున్న నేపథ్యంలో అక్కడ సిబ్బంది ఉండాల్సి ఉన్నా వారిజాడ కనిపించడం లేదు.రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న ఓ వృద్ధుడికి ర్యాపిడ్ పరీక్షలో కొవిడ్ పాజిటివ్ వచ్చినట్లు సమాచారం. ఇటీవల కారాగారానికి వచ్చిన ఇతనికి రెండు రోజులుగా తీవ్ర జలుబు, దగ్గు, జ్వరం ఉండటంతో జైలు అధికారులు మంగళవారం జీజీహెచ్‌కు తరలించారు. వైద్యులు పరీక్షించి కొవిడ్ ర్యాపిడ్ పరీక్ష చేయించడంతో అందులో పాజిటివ్ రాగా నమూనాలను కాకినాడలోని ఆర్టీపీసీఆర్ ల్యాబ్‌కు పంపినట్లు తెలుస్తోంది. దీనిని ఆసుపత్రి, కేంద్ర కారాగారం అధికారులు ధ్రువీకరించలేదు. జీజీహెచ్‌కు కొవిడ్ లక్షణాలతో నిత్యం రోగులు వస్తున్నారు. వారికి సిబ్బంది ర్యాపిడ్ పరీక్షలు చేస్తున్నారు. ఆ సమయంలో సిబ్బంది ఎన్-95 మాస్కులు, పీపీఈ కిట్లు, గ్లౌజులు ధరిస్తేనే రక్షణ పొందుతారు. ఆసుపత్రిలో వీటి కొరత కారణంగా సిబ్బంది పీపీఈ కిట్లు వేసుకోకుండానే సాధారణ మాస్కులతో పరీక్షలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. మంగళవారం 13 మందికి ర్యాపిడ్ పరీక్షలు చేయగా ఇద్దరికి పాజిటివ్ వచ్చింది. పాజిటివ్ వచ్చిన వారి నమూనాలను కాకినాడలోని ఆర్టీపీసీఆర్ ల్యాబ్‌కు పంపారు.

## అందరిదీ ఆందోళన బాట

# సమ్మెతో స్తంభించిన పాలన

అనకాపల్లి:గత 15 రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు జిల్లా ఐసీడీఎస్ కార్యాలయం వద్ద దీక్షలు చేపడుతున్నారు. సమ్మెలో భాగంగా సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు వారం రోజులుగా డీఈవో కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. పుర, నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఒప్పంద, పొరుగు సేవల పారిశుద్ధ్య కార్మికులు, క్లాప్ డ్రైవర్లు, ఇంజినీరింగ్ విభాగంలోని కార్మికులు సమ్మె సైరన్ మోగించారు. నేడో రేపో వీరి బాటలోనే ఆశా, వీఆర్‌ఏలు సైతం సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఇటీవల ఆశా కార్యకర్తలు కలెక్టరేట్ వద్ద 36 గంటలు మహాధర్నా చేపట్టి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నెల 28న వీఆర్‌ఏలు కలెక్టరేట్ వద్ద భారీ ధర్నాకు కార్యాచరణ సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి సొంత సైన్యంగా ఉన్న వాలంటీర్లు హఠాత్తుగా సమస్యలు పరిష్కరించాలని సమ్మె సైరన్ మోగించడంతో ప్రభుత్వం పరిస్థితి అడకత్తెరలో చిక్కుకున్నట్లయింది. చాలాచోట్ల ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. వాలంటీర్లను కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి ఆప్కాస్‌లో నమోదు చేయాలని కోరుతున్నారు. సచివాలయ ఉద్యోగులు మాదిరిగానే ఉద్యోగ భద్రత కల్పించాలని, గౌరవ వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అర్హతలను



బట్టి సచివాలయ వ్యవస్థలో విలీనం చేసి క్రమబద్ధీకరించాలంటున్నారు. సమగ్ర శిక్షా అభియాన్‌లోని సీఆర్‌పీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, మండల స్థాయి అకౌంటెంట్లు, మెసెంజర్స్, సహిత విద్య రిసోర్సు పర్సన్‌లు, భవిత ఆయాలు, ఫిజియోథెరఫిస్టులు, కేజీబీవీ ఉపాధ్యాయులు, పీఈటీలు, ఏఎన్‌ఎంలు, ఉర్దూ, అరబిక్ టీచర్లు.. ఇలా అందరూ సమ్మె చేస్తున్నారు. దీంతో విద్యాశాఖలో పనులన్నీ నిలిచిపోయి సమస్యలు తీవ్రమవుతున్నాయి. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమని హెచ్చరిస్తున్నారు.

# పోరాటాన్ని ఉద్ధృతం చేసిన అంగన్వాడీలు.. ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి..



అమరావతి : ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో ఆంధ్రప్రదేశ్‌లో అంగన్వాడీలు పోరాటాన్ని ఉద్ధృతం చేశారు. ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి కార్యక్రమంతో ఆందోళనలను హోరెత్తించారు. ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతోపాటు ఇతర అంగన్వాడీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించే వరకూ సమ్మెను విరమించబోమని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దీప్తి మనోజ స్పష్టం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గిరిధర్‌రావు కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ ప్రభుత్వం చర్చల పేరుతో అంగన్వాడీల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఆర్థికేతర సమస్యలను పరిష్కరించామని.. సమ్మె విరమంచాలని మంత్రులు చెప్పడం సరికాదన్నారు. ఆర్థిక పరమైన విషయాలను పరిష్కరిస్తేనే తాము సమ్మె విరమిస్తామని.. అప్పటి వరకూ సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. స్థానికంగా ఎమ్మెల్యే అందుబాటులో లేరని కార్యాలయ సిబ్బంది తెలిపినా.. ఆయన వచ్చేంత వరకూ వేచి ఉంటామని అంగన్వాడీలు అక్కడే బైఠాయించారు. ఈ నిరసనల్లో సీఐయూటీ నగర కార్యదర్శి శ్రీనివాసరావు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు. తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఇంటిని అంగన్వాడీ కార్యకర్తలు ముట్టడించారు. ఎమ్మెల్యే ఇంటి ముందు బైఠాయించి నినాదాలు చేశారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి ఇంటి ముట్టడికి యత్నించిన అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు, అంగన్వాడీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

## వర్షాభావంతో పంట-

# కాపాడుకొనేందుకు అష్టకష్టాలు

రొంపిచర్ల: అక్టోబర్ నెలలో ట్యాంకరుతో మిర్చి పైరుకు నీరు మిర్చి ధరలు బాగుండటంతో ఈ ఏడాది ఎక్కువ మంది రైతులు సంకర మిర్చి విత్తనాలు సాగుచేయడానికి ఆసక్తి చూపారు. జూన్, జులై నెలల్లో మంచి వర్షాలు లేకపోవడంతో సకాలంలో నాట్లు వేయలేకపోయారు. ఆగస్టు నెలాఖరుకు కూడా మిర్చి సాగు చేసుకునే పరిస్థితి లేకపోవడంతో వేచిచూడాల్సి వచ్చింది. పత్తి సాగుకు వర్షాలు అనుకూలంగా లేకపోవడంతో సాగు విస్తీర్ణం తగ్గింది. సాగర్ కాలువలకు నీరు విడుదల చేయకపోవడంతో పల్నాడు జిల్లాలో వరి సాగు నామమాత్రమైంది. గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కృష్ణా పశ్చిమ డెల్టాలో సాగునీటి కొరతతో ఆయకట్టు చివరి భూములు సాగులోకి రాలేదు. వేలాది ఎకరాలు మాగాణి భూములు బీళ్లుగా మారాయి. ప్రత్యామ్నాయంగా అపరాలు వేసుకుందామని అనుకున్నా పరిస్థితులు అనుకూలించలేదు. వరి సాగు చేసిన రైతులు కూడా పంటకు నీరందించడానికి ఎన్నడూ లేనివిధంగా మురుగుకాల్వల నుంచి ఆయిల్ ఇంజిన్లు పెట్టి తోడుకోవాల్సి వచ్చింది. దీంతో పెట్టుబడి వ్యయం గణనీయంగా పెరిగింది. డెల్టా రైతులు ఎప్పుడూ చవిచూడనంత సాగునీటి ఇబ్బందులు ఈ ఏడాది ఎదుర్కొన్నారు. రబీ పంటపై నీలినీడలు: ఉమ్మడి గుంటూరు జిల్లాలో రబీ సీజన్‌లో ఎక్కువగా సాగు చేసే శనగ, మొక్కజొన్న, జొన్న పంటలు ఊహించని అవరోధాలను ఎదుర్కొన్నాయి. సాగర్, డెల్టా కాలువల కింద సాగునీరు ఇవ్వలేమని ప్రభుత్వం ప్రకటించడంతో మొక్కజొన్న, జొన్న సాగును రైతులు విరమించుకున్నారు. తుపానుకు పది రోజుల ముందు నుంచి హెచ్చరికలు జారీచేయడంతో శనగ సాగుపై ప్రభావం పడింది. సింహభాగం రైతులు విత్తనాలు సిద్ధం చేసుకున్నా నాటలేకపోయారు. తుపాను తర్వాత కూడా 20 రోజులు పొలాలు ఆరకపోవడంతో పంట వేయలేని దుస్థితి కొనసాగింది. ఈ పరిస్థితుల్లో మిగిలిన పంటల సాగుకు కూడా అనుకూల వాతావరణం లేకపోవడంతో డిసెంబరు నెలాఖరు వరకు శనగసాగుకు వేచిచూశారు. అదేవిధంగా డెల్టాలో కోత కోసిన పొలాల్లో వరికోత యంత్రాల జాడల్లో నీరు నిలిచి రెండో పంట సాగుకు ఇబ్బందులు ఎదురయ్యాయి. తుపాను



తర్వాత కోత కోయాల్సిన పొలాలు రెండు వారాల పాటు ఆరకపోవడంతో యంత్రం దిగలేని పరిస్థితి. ఈ రెండు కారణాల వల్ల డెల్టాలోనూ మినుము, పెసర సాగు జాప్యమైంది. దీంతో ఈ ఏడాది మొత్తం రైతులకు ప్రతికూల పరిస్థితులే ఎదురై అన్నివిధాలా నష్టపోయారు. ఈ ఏడాది సాగు కర్షకులకు కలిసిరాలేదు. సీజన్‌కు ముందుగానే విత్తనాలు అధిక ధర వెచ్చించి కొనుగోలు చేసినా వర్షాలు లేక సకాలంలో విత్తుకోలేకపోయారు. దీంతో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి రైతులను సాగు నీటి కష్టాలు వెంటాడాయి. కృష్ణానదికి వరదలు లేక నాగార్జునసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీలు నీరు లేక బోసిపోయాయి. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు సకాలంలో తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమైంది. కృష్ణా పశ్చిమ డెల్టాలో ఎన్నడూ లేని విధంగా మురుగు కాల్వల్లో నీటిని తోడి రైతులు పొలాలు తడుపుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. మూడు జిల్లాల్లో మిర్చి నాట్లకు కూడా ట్యాంకర్లను ఆశ్రయించారు. పత్తి పంటను వర్షాభావం తీవ్రంగా దెబ్బతీయడంతో విస్తీర్ణం బాగా తగ్గింది. ఆగస్టు నెలలో తీవ్ర వర్షాభావం వెంటాడింది. అష్టకష్టాలు పడి పంటను కాపాడుకుంటే చేతికందే దశలో డిసెంబరులో వచ్చిన మిగ్‌జాం తుపాను ముంచేసింది.

## విశాఖలో కొవిడ్ కలకలం..

# మహిళ మృతితో ఆందోళన



విశాఖ: విశాఖలో కొవిడ్‌తో మహిళ మృతి చెందడం కలకలం రేపింది. తీవ్ర అనారోగ్యంతో నగరంలోని ఛాతి ఆసుపత్రిలో చేరిన 51 ఏళ్ల మహిళ కొవిడ్ బారిన పడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిం ది. సుదీర్ఘ విరామం తర్వాత కొవిడ్ మరణం నమోదు కావడంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. మహిళ మృతికి కొవిడొక్కటే కారణం కాదని, ఆమె దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడడంతో మృతి చెందిందని వైద్య వర్గాలు పేర్కొన్నాయి. కారణం ఏదైనా మహిళలో కొవిడ్ లక్షణాలు కనిపించిన తర్వాత ఆరోగ్య పరిస్థితి విషమంగా మారి కన్నుమూయడం అంతటా చర్చనీయాంశమవుతోంది. విశాఖలో ఈనెల 20వ తేదీ నుంచి కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటి వరకు 105 నమూనాలకు పరీక్షలు చేయగా 11 మందికి పాజిటివ్ నిర్ధారణ అయింది. వీరిలో ఒకరు మృతి చెందగా, ఒకరు కేజీహెచ్‌లో చికిత్స పొందుతుండగా, మిగిలిన 9 మంది ఇళ్లలో కోలుకుంటున్నారు. వీరి ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. కేజీహెచ్ వైరాలజీ ల్యాబ్‌లో జరిపిన పరీక్షల్లో 20 మందికి కొవిడ్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. వారిలో 9 మంది శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి తదితర జిల్లాలకు చెందిన వారని, విశాఖ జిల్లాకు చెందిన నిర్ధారణ పరీక్షలకు అవసరమైన 3,500 ఆర్టీపీసీఆర్, 1500 రాపిడ్ యాంటీజెన్ టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉన్నాయి. ఎప్పటికప్పుడు నమూనాలు సేకరిస్తూ పరీక్షలు చేస్తున్నాం. కొవిడ్ అదుపులోనే ఉంది, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. తగిన జాగ్రత్తలు పాటించాల'ని విశాఖ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు తెలిపారు. వైద్యసేవలందించినా...: ఎక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సింద్రోమ్ (ఏఆర్‌డీఎస్), తీవ్రమైన కిడ్నీ ఫెయిల్యూర్, మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సింద్రోమ్ (ఎంఓడీఎస్)తో బాధపడుతూ విశాఖలోని కైలాసపురం ప్రాంతానికి చెందిన 51ఏళ్ల మహిళ ఈనెల 22న ఛాతి ఆసుపత్రిలో చేరారు. ఈనెల 24న ఆమెకు కొవిడ్ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చింది. ఉన్నత వైద్యం కోసం అదే రోజున ఆమెను కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ మెరుగైన వైద్య సేవలందించినప్పటికీ మంగళవారం ఉదయం మృతి చెందింది. తీవ్రమైన అనారోగ్యం కారణంగానే ఆమె మృతి చెందింది. కరోనా మరణంగా భావించరాదని నిపుణులు అభిప్రాయపడ్డారు.

# వేసిందే తూకం.. చూపిందే లెక్క

ఆదోని : సాంకేతికతను అందుబాటులోకి తెచ్చి.. పారదర్శకంగా తూకాలు వేసి అన్నదాతలను వెన్నుదన్నుగా నిలవాలన్న ఆశయం అమల్లో తూకం తప్పుతోంది. తూకాల్లో పారదర్శకత.. కచ్చితత్వం.. కోతలు లేని తూకాలు ఉండాలన్న ఉద్దేశంతో 2017లో ఈ-నామ్ తీసుకొచ్చారు. ఈ-నామ్ మార్కెటింగ్ విధానంలో భాగంగా ఆదోని యార్డులో 400 ఎలక్ట్రానిక్ వేయింగ్ తూకాలు, కర్నూలులో 90, ఎమ్మిగనూరులో 60 వరకు ఏర్పాటు చేశారు. మూడు యార్డుల్లో కలిపి ఏటా రూ.2,500 కోట్ల వరకు వ్యాపార లావాదేవీలు సాగుతాయి. మూడు యార్డుల్లో కలిపి 700 మంది కమీషన్ ఏజెంట్లు, 220 వరకు వ్యాపారాలున్నారు. ఈ కాటాలను బ్లూ టూత్‌లు అమర్చి నిర్వహిస్తారు. ఈ-విధానం బాగున్నా.. నిర్వహణ మొక్కుబడిగా సాగుతోంది. డిజిటల్ తూకాల విధానం అమల్లో ఉన్నా మొక్కుబడిగా నిర్వహణ సాగుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో రాళ్ల తూకాల విధానం ఉండేది. దీని వల్ల రైతులు అన్ని విధాలా నష్టపోతున్నారని భావించి.. ఈ-నామ్‌లో భాగంగా ఎలక్ట్రానిక్ డిజిటల్ తూకాలు అందుబాటులోకి తెచ్చారు. వీటికి బ్లూ టూత్ చిప్‌లు అమర్చి.. వాటి ద్వారా తూకాలు వేయాలి. నిర్వహణ విధానం జాడే కనిపించడం లేదు. తూకాల ప్లేట్లకు అమర్చిన చిప్‌లు కానరాని పరిస్థితి. అసలు ఇవి ఎంత వరకు పనిచేస్తున్నాయో ఎవరికీ తెలియదు. ప్రతి తూకానికి ఈ-పోస్



యంత్రాలను అనుసంధానించారు. తూకంపై సంచి పెట్టగానే ఈ-పోస్ యంత్రం ద్వారా వేసిన తూకానికి సంబంధించి స్లిప్ బయటకు వస్తుంది. దీన్ని నియంత్రించేందుకు సాధ్యపడదు. తూకాల వద్ద ఈ-పోస్ యంత్రాలు లేవు.. వాటిని పొందిన వే-మెన్లు కనిపించరు. హమాలీలు, నిర్వాహకుల మధ్యే తూకాలు సాగుతున్నాయి. వేసిన తూకాలకు దుకాణాల నిర్వాహకులు సొంత కాగితాల్లో రాసి లెక్కలు చూపుతున్నారు. వారు వేసిందే తూకం.. చూపిందే లెక్కగా సాగుతోంది. అక్రమాలకు చెక్ పెట్టేందుకు తెచ్చిన విధానం నీరుగారిపోతోంది.

# వాహన చలాన్లపై ఊరట

ఖమ్మం :'వివిధ వాహనాల యజమానులు జరిమానాలు సకాలంలో చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. వీటిని చెల్లించేందుకు రాయితీ ప్రకటించడంతో భారీగా చలాన్లు వసూలయ్యే అవకాశం ఉంది. ట్రాఫిక్ చలాన్లను జనవరి 10వ తేదీలోగా చెల్లించే వారికి రాయితీలను ప్రకటించారు.

ద్విచక్ర, త్రిచక్ర వాహనాలపై 80 శాతం, కార్లు, ట్రాలీలు వంటి నాలుగు చక్రాలు, లారీలు, ఇతర భారీ వాహనాలపై 60 శాతం రాయితీని ప్రకటించారు. మీసేవా కేంద్రాలు, ఆన్‌లైన్‌లో https:/// echallan.tspolice.gov.in ద్వారా చెల్లించవచ్చని విడుదల చేసిన ఉత్తర్వుల్లో వెల్లడించింది. గత ఏడాది సైతం పెండింగ్ చలాన్లపై పోలీసు శాఖ రాయితీ ప్రకటించింది. ఆ నిర్ణయంతో వాహనదారులు భారీగా చలాన్లను చెల్లించారు. రాష్ట్రస్థాయిలోనే ఇది ఉత్తమ ఫలితాన్నిచ్చింది. నూతన సంవత్సరంలో ప్రవేశించే ముందు ప్రభుత్వం మరోమారు రాయితీని ప్రకటించి వాహనదారులకు తీపి కబురు అందించింది.

జిల్లాలో వాహనాల అతివేగం చలాన్లు తక్కువగా ఉంటాయి. ఎరుపు సిగ్నల్ ఉన్నా వాహనం దాటించే వారు, హెల్మెట్ ధరించలేదని, రాంగ్ పార్కింగ్ చేశారని చలాన్లు ఎక్కువగా విధిస్తుంటారు. రుసుము చెల్లించాల్సిన వారిలో ముఖ్యంగా ఆటోలు, ద్విచక్ర వాహనాల యజమానులు ఎక్కువగా ఉన్నారు.

పోలీసు శాఖ ప్రకటించిన ఈ నిర్ణయం ల

వారిపై పెనుభారాన్ని తగ్గించనుంది. మరోమారు వాహనదారుల నుంచి జిల్లాలో భారీగా జరిమానాలు వసూలయ్యే అవకాశం ఉందని పోలీసు అధికారులు భావిస్తున్నారు.

# కాలనీల్లో కష్టాలు పట్టవా?



అనకాపల్లి, :'తాంబూలాలు ఇచ్చేశాం.. తన్నుకు చావండి' అన్న చందంగా తయారైంది జగనన్న కాలనీల్లో ఇళ్ల లబ్ధిదారుల పరిస్థితి. ఇళ్ల స్థలాలు ఎలా ఉన్నా.. ఎక్కడ ఉన్నా.. సదుపాయాలు కల్పించకున్నా.. 'నిర్మాణాలు మాత్రం పూర్తిచేసేయండి' అంటూ అధికారులు హుకుం జారీచేస్తున్నారు. పనులు మొదలుపెట్టకుంటే పట్టాలు రద్దు చేస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. జగనన్న పేరుపెట్టుకోవడం కాదు.. ఆ కాలనీల్లో నిర్మాణదారుల కష్టాలను పట్టించుకోండంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదలందరికీ ఇళ్ల పథకంలో ఊళ్లకు దూరంగా కొండలు, గుట్టలను ఆనుకుని ఇళ్లు మంజూరు చేశారు. అనకాపల్లి జిల్లాలో 58,624 మందికి ఇళ్లు మంజూరు చేశారు. వీరిలో 34,333 మందికి 681 లేఅవుట్లలో స్థలాలు ఇచ్చారు. ఆయా లేఅవుట్లలో సరైన రోడ్లు నిర్మించలేదు. అనువుగాని చోట ఇళ్లు ఇవ్వడంతో నిర్మాణాలకు అష్టకష్టాలు పడుతున్నారు. వర్షం పడితే కొన్ని కాలనీలు చెరువుల్లా తయారవుతున్నాయి. నిర్మాణ సామగ్రిని కాలనీలకు తరలించడానికి ఆపసోపాలు పడాల్సివస్తోంది. ఇసుకంతా బురదలో కలిసిపోతోంది. ఇనుము, సిమెంటు దాచుకునే అవకాశం లేక ఏ రోజు పనికి అవసరమైన సామగ్రిని ఆరోజే తెప్పించుకోవాల్సి వస్తోంది. ఇళ్ల నిర్మాణాల కోసం వేసిన బోర్లు మొరాయిస్తున్నాయి. 58 వేలకు పైగా ఇళ్లు మంజూరు చేస్తే వాటిలో నిర్మాణాలు పూర్తయినవి 16 వేలు మాత్రమే ఉన్నాయి. వీటిలో కూడా సొంత స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లే ఎక్కువగా ఉన్నాయి. కాలనీల్లో అంతర్గత దారులు దారుణంగా ఉన్నాయి. లేఅవుట్ వేసినప్పుడు దారులు ఏర్పాటు చేయడమే తప్ప రోడ్డుగా అభివృద్ధి చేయలేదు. కాలనీకి నిర్మాణ సామగ్రి తెచ్చుకోవడానికి లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. సిమెంటు, ఇనుముతో వచ్చే వాహనాలు దారిలో కూరుకుపోతున్నాయి. మునగపాకలోని రెండు జగనన్న కాలనీల్లోనూ ఇదే పరిస్థితి. కొంతమంది గృహప్రవేశాలు చేసి అక్కడే నివాసముంటున్నారు. మరికొందరు నిర్మాణాలు చేస్తున్నారు. పక్షం రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఈ కాలనీల్లో నీరు నిలిచిపోయింది. ఇప్పటికీ వీధులన్నీ బురదమయంగానే దర్శనమిస్తున్నాయి. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మెటీరియల్ తెచ్చుకొనేందుకు అవకాశంలేక పనులు నిలిపివేసినట్లు స్థానిక లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలమంచిలి పురపాలక సంఘం పరిధిలోని జగనన్న కాలనీ అంతర్గత దారులు అధ్వానంగా ఉన్నాయి. వర్షాలకు బురదమయం కావడంతో పాటు అదే దారిలో గ్రావెల్, మెటల్ ట్రాక్టర్లు ఎక్కువగా తిరగడంతో రోడ్డంతా పాడైపోయింది. నాగులాపల్లి కాలనీలోను ఇదే పరిస్థితి. వీధుల్లో నీరు నిలిచిపోతోంది. చోడవరం మండలం వెంకన్నపాలెంలో రోడ్డు పొడవునా ఇంకుడు గుంతలు తవ్వేసి వదిలేశారు. వర్షం పడితే అడుగుపెట్టలేమని స్థానికులంటున్నారు. నక్కపల్లి మండలంలో కొన్ని లేఅవుట్ల పరిస్థితి ఇలానే ఉంది.

# పదవీకాలం పొడిగింపుతో సమస్యలు

# భర్తీకాని ఖాళీలతో చెల్లింపులకూ ఆటంకాలు



అమరావతి: పాఠశాల తల్లిదండ్రుల కమిటీ పాలక వర్గాలకు గడువు ముగియడంతో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా వాటి పదవీకాలాన్ని వచ్చే ఏడాది జూన్ వరకు పొడిగించింది. దీంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సరికొత్త చిక్కులు వచ్చి పడ్డాయి. ఇప్పటికే ఉన్న ఖాళీలు భర్తీ కాకపోవడంతో చెల్లింపులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాఠశాలల విలీనం, నాడు-నేడు పనులు నిధుల సమస్యతో నిర్దేశిత సమయానికి పూర్తికాకపోవడంతో తరగతి గదుల సమస్య ఏర్పడింది. దీంతో కొందరు పిల్లలు ఈ అసౌకర్యాల మధ్య చదువు సవ్యంగా సాగదని ప్రైవేటు బడుల్లో చేరారు. పదో తరగతి పూర్తి చేసుకుని మరికొందరు వెళ్లిపోయారు. ఇలా వెళ్లిన పిల్లల తల్లిదండ్రుల్లో ఎవరైనా స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్‌గా, సభ్యులుగా ఉంటే కొత్తవారిని నియమించుకోవాలి. ప్రతి తరగతికి ముగ్గురు చొప్పున ప్రాథమిక పాఠశాలల్లో 15 మంది, ఉన్నత పాఠశాలల్లో అయితే 24 మందిని పాలకవర్గ సభ్యులుగా ఎన్నుకోవాలి. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో ఈ కమిటీ ఎన్నికలకు అధికార వైకాపా వాళ్లు ఛైర్మన్ల నుంచి సభ్యుల వరకు ఉండేందుకు పోటీపడ్డారు. ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆయా పాఠశాలల్లో ఖాళీ పదవులకు పోటీ పడేవారు లేరు. ఖాళీ అయిన సభ్యులు, ఛైర్మన్ల భర్తీకి ఆపసోపాలు పడాల్సి వస్తోందని కొందరు ప్రధానోపాధ్యాయులు అంటున్నారు. ఈ పదవులు భర్తీ చేయకుండా పాలకవర్గాన్ని నడపలేరు. కమిటీ ఛైర్మన్, హెచ్ఎం పేరుతో సంయుక్త బ్యాంకు ఖాతా ఏర్పాటు చేసుకుని నాడు-నేడు పనులకు సంబంధించిన నిధులు వెచ్చిస్తున్నారు. ఇలా స్కూళ్ల నిర్వహణలో పేరెంట్స్ కమిటీల ప్రాధాన్యం కీలకంగా ఉంది. పాలకవర్గాల గడువు ముగిసినా ప్రభుత్వం ఎన్నికలు జరిపించకుండా పాత కమిటీలనే పొడిగించింది. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునే ముందు క్షేత్రస్థాయిలో ఉండే ఇబ్బందుల్ని పరిగణనలోకి తీసుకోలేదు. చాలా మంది పిల్లలు చదువులు పూర్తి చేసుకుని వెళ్లి ఉంటారని, వారి స్థానాల్లో ఇప్పటికిప్పుడు కొత్తగా నియామకం కావడానికి ఆసక్తి చూపేవారు లేకపోతే ఆ ఖాళీల భర్తీ ఉపాధ్యాయులకు పెద్ద ఇబ్బందికరంగా ఉంటుందని ఏ మాత్రం గుర్తించినా నిర్దేశిత సమయానికి ఎన్నికలు జరిపించేవారని ఉపాధ్యాయవర్గం అంటోంది. ఈ కమిటీలకు అన్ని సామాజికవర్గాల నుంచి ప్రాతినిధ్యం కల్పించాలి. కొన్ని వర్గాలు తమకు ఎలాంటి పదువులు వద్దని తిరస్కరిస్తున్నారని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఒకవేళ ప్రభుత్వం మారితే నాడు-నేడు పనుల నాణ్యత, సామగ్రి కొనుగోళ్లకు సంబంధించి ఆడిట్ జరిపించినా, నిధుల వినియోగంపై పరిశీలన చేయిస్తే ఏమైనా తప్పిదాలు జరిగితే అందుకు పేరెంట్స్ కమిటీలను బాధ్యుల్ని చేస్తారేమోనని ఆలోచించి సభ్యులుగా, ఛైర్మన్లుగా ఉండడానికి ఆసక్తి చూపడం లేదని అంటున్నారు. మొత్తంగా ఈ ఖాళీల భర్తీ తమకు పెద్ద సమస్యగా మారిందని చెబుతున్నారు. చాలా స్కూళ్లల్లో ఛైర్మన్లు లేకపోవడంతో కొన్ని నిధులు ఖర్చు పెట్టలేని పరిస్థితి నెలకొంది. గతంలో ప్రభుత్వం నిర్దేశించుకున్న నిబంధనల్లో పేరెంట్స్ కమిటీలో ఉన్న సభ్యులు ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని అదే స్కూల్లో చదివించాలని, పిల్లలు పాఠశాలలో లేకపోతే వారి సభ్యత్వాలను రద్దు చేయాలని సూచించారు. తాజా పొడిగింపులో మాత్రం దానిపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

# పైసా ఇవ్వకుండా పనులా?



అనంత :ఈ ఏడాది మార్చిలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ సాగుతోంది. ఇప్పటి దాకా నయాపైసా రాలేదు. ఈ ఎన్నికల నిర్వహణకే రూ.కోట్లలో బకాయి బిల్లులు రావాలి. ఖర్చు పెట్టిన అధికారులు, పలు ఏజెన్సీల నిర్వాహకులకు ఎదురుచూపులు తప్పడం లేదు. అనంత నగరంలో ఓ సచివాలయ ఉద్యోగి రెండేళ్లుగా బీఎల్ఓగా పని చేస్తున్నారు. ఏడాదికి రూ.1200 ప్రకారం ఇప్పటి వరకు రూ.2400 పారితోషకం చెల్లించాల్సి ఉన్నా పైసా ఇవ్వలేదు. కంటింజెన్సీ కింద రూపాయి రాలేదు. సొంత డబ్బుతోనే తెల్లపేపర్లు, ఇతరాత్ర వాటి కోసం ఖర్చు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు నిధులు ఇవ్వకుండా 'రెవెన్యూ'పై పూర్తి బాధ్యత పెట్టేసింది. సొంతంగా ఖర్చు పెట్టినా బకాయి ఇవ్వని దయనీయ దుస్థితి నెలకొంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి పైసా రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి మంజూరు కావాలి. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశిత వాటా ప్రకారం నిధులను ఎన్నికల సంఘానికి సమకూర్చాల్సి ఉంది. ఎక్కడ ఏమి జరిగిందో తెలీదు కానీ క్షేత్ర స్థాయిలో ఎన్నికల నిర్వహణకు నిధులు రావడం లేదు. 2019 లోకసభ, శాసనసభ, ఈ ఏడాదిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలకు డబ్బులు ఇవ్వలేదు. రెండేళ్లుగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఎస్ఆర్) కార్యక్రమం జరుగుతోంది. క్షేత్ర స్థాయిలో బీఎల్ఓ, ఈఆర్ఓ, ఏఈఆర్ఓ, ఇతరాత్ర హోదాల్లో పనిచేస్తున్నారు. ఎస్ఎస్ఆర్ ప్రక్రియలో నెలలు తరబడి ఇంటింటా పరిశీలన, క్లెయిమ్‌ల పరిష్కారం.. వంటి పనులు చేస్తున్నారు. బీఎల్ఓలు సొంత డబ్బు వెచ్చించాల్సి వస్తోంది. ఉమ్మడి అనంత జిల్లాలో 14 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలు ఉన్న సంగతి తెలిసిందే. 2019లో జరిగిన ఎన్నికల్లో మొత్తం 3748 పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రానికి ఒక బీఎల్ఓ ఉంటారు. అప్పటి సాధారణ ఎన్నికలకు కొంతమేర డబ్బులు వచ్చినా ఏమాత్రం సరిపోలేదు. ఇంకా రూ.7.5 కోట్లు రావాల్సి ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూ.3 కోట్లు చెల్లించాల్సి ఉంది. సిబ్బంది, అధికారులకే కాదు.. భోజనం, నీరు, ఫర్నీచర్ సరఫరా చేసిన ఏజెన్సీలకు, ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులకు బకాయి బిల్లులు ఇవ్వలేదు. సాధారణ, ఎమ్మెల్సీ ఎన్నికలకు కలిపి మొత్తం రూ.10.5 కోట్ల బకాయిలు ఉండటం గమనార్హం.

# అభివృద్ధి పనులకు తితిదే బోర్డు ఆమోదం



తిరుమల : తితిదే ధర్మకర్తల మండలి సమావేశం ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన స్థానిక అన్నమయ్య భవనంలో జరిగింది. ఉద్యోగులు, కార్మికుల సంక్షేమంతోపాటు పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. స్థానిక ఆలయాల క్యాలెండర్లు, భగవద్గీత, గోవిందకోటి పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. తిరుపతిలోని తితిదే పరిపాలన భవనంలో పాలనా సౌలభ్యం కోసం రూ.6.15 కోట్లతో సెంట్రలైజ్డ్ రికార్డు స్టోర్ నిర్మాణం దూరప్రాంత యాత్రికులు తమ బస్సులు, వాహనాలను అలిపిరిలో పార్క్‌చేసే ప్రాంతంలో రూ.7.31 కోట్లతో వంటషెడ్లు, మరుగుదొడ్ల బ్లాక్, ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, శాశ్వత క్యూలైన్ల ఏర్పాటు తిరుమల హెచ్‌వీసీ ప్రాంతంలో మిగిలిఉన్న కాటేజీల్లో రూ.1.82 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పనులు, మరమ్మతులు శ్రీనివాసం విశ్రాంతి సముదాయంలో బసచేసే భక్తుల సౌకర్యార్థం భవనం తూర్పువైపున రూ.2 కోట్లతో ఓపెన్ డ్రెయిన్ నిర్మాణం తిరుమలలోని పాత పోలీస్ క్వార్టర్స్‌ను రూ.2.87 కోట్లతో అభివృద్ధి పనులు చంద్రగిరిలోని శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో ప్రాకారం, కట్‌స్టోన్ ఫ్లోరింగ్, స్టోర్‌గది, మండపం నిర్మాణానికి శ్రీవాణి ట్రస్టు నుంచి రూ.2 కోట్ల కేటాయింపు. తిరుమలలోని నారాయణగిరి క్యూలైన్ నుంచి ఔటర్ రింగ్‌రోడ్డులో గోగర్భం డ్యామ్ సర్కిల్ వరకు రూ.14.47 శాశ్వత క్యూలైన్ నిర్మాణం, తిరుమలలోని శ్రీవరాహస్వామి అతిథిగృహం వద్ద వాహనాల రద్దీ నియంత్రణకు అక్కడి నుంచి ఔటర్ రింగ్‌రోడ్డు వరకు రూ.6.32 కోట్లతో నాలుగులైన్ల రోడ్డు నిర్మాణానికి.. శ్రీవారిమెట్టుకు వెళ్లే భక్తులకు ఇబ్బందులు తొలగించడంతో భాగంగా చెర్లోపల్లి-శ్రీనివాసమంగాపురం నాలుగులైన్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.17.29 కోట్లతో టెండర్లకు ఆమోదం తితిదే ఉద్యోగులు 3,518 మందికి మొదటి దఫా ఈనెల 28న ఇళ్ల స్థలాల పంపిణీ, జనవరి మొదటివారంలో మరో 1,500 మందికి పంపిణీ. మూడో విడత పంపిణీకి ఏర్పేడు సమీపంలోని పాగాలి వద్ద 350 ఎకరాల భూసేకరణ. శ్రీవారి పోటు కార్మికులకు రూ.10వేల వేతనం పెంపు.

వాహన బేరర్లు, ఉగ్రాణం కార్మికులను స్కిల్డ్ కేటగిరీగా గుర్తించి వేతన పెంపు నిర్ణయం తితిదేలోని పలువిభాగాల్లో వర్క్ కాంట్రాక్టు సేవలందిస్తున్న కార్మికులకు వేతనాల పెంపు. స్కిల్డ్ కార్మికులకు రూ.15వేల నుంచి రూ.18,500, సెమీస్కిల్డ్ కార్మికులకు రూ.12వేల నుంచి రూ.15 వేలకు, అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.10,340 నుంచి రూ.15వేలకు పెంపు తిరుమల కల్యాణకట్టలో జీవో నెం.110 ప్రకారం విధులు నిర్వహిస్తున్న పీస్‌రేట్ క్షురకులకు నెలకు రూ.20వేల కనీస వేతనం చెల్లించేందుకు ఆమోదం.

# రెవెన్యూ విభాగం తీరుపై రైతుల ఆవేదన



మడకశిర:తహసీల్దారు కార్యాలయాల్లో పైసలిస్తే కానీ పనులు జరగడం లేదు. రైతులు, ఇతరులను కాళ్లరిగేలా తిప్పుకుంటూ విసిగిపోయి చివరకు లంచాలు ఇచ్చి పనులు చేయించుకునేలా పలువురు రెవెన్యూ అధికారులు చేస్తున్నారు. పాసు పుస్తకాలు, 1బీఅడంగళ్లు, వివిధ ధ్రువీకరణ పత్రాలు రెవెన్యూ అధికారులు, సిబ్బందికి కాసులు కురిపిస్తున్నాయి. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అవినీతి కూపంలో వ్యవస్థ చిక్కుకుపోయిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం, చర్యలు నామమాత్రంగా ఉండటంతో చెలరేగిపోతున్నారు. పాసుపుస్తకాలు చేతికందక బ్యాంకుల రుణాలు దక్కించులేకపోతున్నారు. స్వయంగా అధికారులను కలిసి పనిచేయించుకోలేక దళారులను ఆశ్రయిస్తున్నారు. ఈ నెల 23న మడకశిర తహసీల్దార్ ముర్షావలి నేరుగా రైతు వద్దనే లంచం తీసుకుంటేనే మంత్రులు, అధికారుల పర్యటనలకు ఖర్చు చేయగలమని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉన్నతాధికారులు స్పందించి ఆయన్ని సస్పెండ్ చేసిన విషయం విదితమే. ఈ ఘటనలో మెళవాయి వీఆర్వోపైనా ఆరోపణలు వచ్చాయి. రొళ్ల మండలం దొడ్డేరి పంచాయతీ వీఆర్వో లక్ష్మీదేవిఈఏడాది మార్చి 9వ తేదీన పట్టాదారు పాసుపుస్తకం మంజూరు కోసం రైతు తిమ్మారెడ్డి నుంచి రూ.12 వేలు లంచం తీసుకుంటూ అనిశా (అవినీతి నిరోధకశాఖ) అధికారులకు పట్టుబడ్డారు. ఈ మండలంలో చాలా మంది రైతులు పాసు పుస్తకాల కోసం ముడుపులు ఇచ్చినా బయటకు చెప్పుకోలేక పోతున్నారు. మడకశిర మండలం కల్లుమర్రి పంచాయతీలో భూములు తారుమారు అయ్యాయని పలువురు రైతులు రెవెన్యూ అధికారులకు మొర పెట్టుకున్నారు. స్పందించకపోవడంతో వారికి మద్దతుగా తెదేపా నాయకులు ఇటీవల నిరసన వ్యక్తం చేశారు. గుడిబండ మండలంలో ఓ తహసీల్దార్ అవినీతి ఆరోపణలు ఎదుర్కొని గత నెలలో వీఆర్ఎస్ తీసుకుని వెళ్లిపోయారు. కొంత మంది వీఆర్వోలు పాసుపుస్తకాల మంజూరులో రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. అగళి మండలంలో వాల్టా చట్టం అమలులో ఉండటంతో చిన్న, సన్నకారు రైతులకు విద్యుత్తు సర్వీసు తీసుకునేందుకు ఇబ్బందిగా ఉంది. ఇదే రెవెన్యూ అధికారులకు వరంగా మారింది. ఇలాంటి వారికి గుర్తింపు ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అవ్వడంతో వీటిని అందించేందుకు రూ.3 వేల నుంచి రూ.5 వేలు తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.

# అరకొర జీతాలతో బతుకు సాగించలేం



అనంతపురం:ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న మనబడి నాడు-నేడు, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక, బైజూస్ ట్యాబుల పంపిణీ తదితర సంక్షేమ పథకాలన్నీ క్షేత్రస్థాయిలో అమలుకు కృషి చేసేది సమగ్రశిక్షా ఉద్యోగులే. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, భవిత కేంద్రాల్లో పిల్లల అభ్యున్నతికి కృషి చేస్తున్నది కూడా ఈ ఉద్యోగులే. వీరిలో 2 దశాబ్దాల నుంచి పనిచేస్తున్న వారు కూడా ఉన్నారు. వీరంతా రెగ్యులర్ ఉద్యోగులు కాదు. ఒప్పంద, పొరుగుసేవలు, తాత్కాలిక, అతిథి, పార్ట్‌టైం, దినసరి వేతనం కింద పనిచేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు. ప్రభుత్వం మినిమం టైం స్కేల్ అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులు అమలుకు నోచుకోలేదు. సమగ్ర శిక్షా పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగులు ఈ నెల 20 నుంచి సమ్మెబాట పట్టారు. 7 రోజులుగా సమ్మె చేస్తున్నారు. కేజీబీవీల్లో పని చేస్తున్న సిబ్బంది మినహా మండల స్థాయి అకౌంటెంట్లు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, మెసెంజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సీఆర్పీలు, ఫిజియో థెరపిస్టులు, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు, సైట్ ఇంజినీర్లు వంటి మిగిలిన ఉద్యోగులంతా సమ్మెలో ఉన్నారు. ఈ కారణంగా క్షేత్రస్థాయిలో ట్యాబుల పంపిణీ, మరుగుదొడ్ల శుభ్రత, నాడు నేడు పనులు, బిల్లుల చెల్లింపులు వంటి ప్రక్రియ ఆగిపోతోంది. అరకొర జీతాలు అందిస్తున్నారు. అవి కూడా రెండు, మూడు నెలలకోసారి ఇస్తున్నారు. సమగ్రశిక్షా పథకంలో క్లస్టర్ రిజర్వు మొబైల్ టీచర్‌గా పనిచేస్తున్నాను. 3 నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. అప్పులు చేసి కుటుంబాన్ని పోషించాం. ఆందోళనలు చేయడంతో ఇటీవల వేతనాలు విడుదల చేశారు. వచ్చిన వేతనాలు అప్పులు తీర్చడానికే సరిపోయింది. విద్యాశాఖలో విలీనం చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. పథకం కింద మండల స్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి కనీసం సెలవులు ఉండవు. పండగ రోజుల్లో కూడా పని చేయాల్సిందే. హెచ్ఎంలకు సహాయకారిగా, డేటా ఎంట్రీ చేయడం, పారిశుద్ధ్య పర్యవేక్షణ, మధ్యాహ్న భోజనం బిల్లులు వంటి పనులు చేస్తున్నాం. పనికి తగిన వేతనాలు ఇవ్వాలి. పదవీ విరమణ వయసు పెంచాలి. మెడికల్ లీవులు, ఛైల్డ్‌కేర్ సెలవులు మంజూరు చేయాలి.

## మూణ్నాళ్ల ముచ్చటగా పనులు

# చర్యలకు కదలని జలవనరుల శాఖ

తిరుపతి :పదికాలాలపాటు ప్రజారవాణాకు ఉపయోగపడాల్సిన ఓరోడ్డు గుత్తేదారు చేతివాటం, అధికారుల అలసత్వం కారణంగా మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. పనుల్లో నాణ్యత ప్రమాణాలకు గుత్తేదారు తిలోదకాలు ఇవ్వడంతో మూడునెలలు కాకముందే ఛిద్రమైపోయింది. రోడ్డుపైవేసిన తారు లేచిపోయి ఎక్కడికక్కడ గుంతలు పడ్డాయి. ద్విచక్ర వాహనాలు, జీపులు, ట్రాక్టర్ల రాకపోకలకే ఈ దుస్థితి ఎదురైంది. ఏళ్లగా ఎదురుచూసి నిర్మించుకున్న రోడ్డుకాస్త దెబ్బతినడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒప్పందం ప్రకారం నాసిరంగా నిర్మించిన రోడ్డును తిరిగి నిర్మించేలా గుత్తేదారును ఆదేశించాల్సిన అధికారులు నాణ్యత తనిఖీల పేరుతో కాలం వెళ్లబుచ్చుతున్నారు. తిరుపతి అర్బన్ మండలం మంగళం పంచాయతీలోని మిట్టగాంధీపురం, మంగళం గ్రామాలను కలుపుతూ 1.7 కి.మీ. బీటీ రహదారిని ఏడునెలల కిందట నిర్మించారు. నిర్మాణానికి తుడా రూ.78 లక్షలు సమకూర్చగా, జలవనరుల శాఖ నేతృత్వంలో పనులకు టెండర్లు పిలిచి పూర్తిచేశారు. అయితే గుత్తేదారు నాణ్యతప్రమాణాలు పాటించని కారణంగా రోడ్డు పరిస్థితి మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. రోడ్డును నాసిరకంగా నిర్మించిన కారణంగా పదుల సంఖ్యలో వాహనాల రాకపోకలకే రోడ్డు దెబ్బతింది. ప్రధానంగా మంగళం నుంచి మిట్టగాంధీపురం-కాటన్ మిల్లులను కలిపేరోడ్డుపై తారులేచిపోయి, గుంతలమయమైంది. మంగళం-శెట్టిపల్లె మార్గం నుంచి మిట్టగాంధీపురం వైపునకు వాహనాలు తిరిగేచోట తారురోడ్డు పూర్తిగా దెబ్బతింది. మిగిలిన రోడ్డు అక్కడక్కడ దెబ్బతింది. సెప్టెంబరులో 'మూడునెలలకే ఛిద్రమై..' అన్న శీర్షికతో ఈనాడులో రోడ్డు దుస్థితిపై కథనం ప్రచురణ అయింది. పనులు నాసిరకంగా చేపట్టిన కారణంగానే రోడ్డు దెబ్బతిందని, అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈక్రమంలోనే పనులను పర్యవేక్షించిన జలవనరులశాఖ అధికారులు రోడ్డు నాణ్యతను సమీక్షించారు. నమూనాలను ల్యాబ్‌కు పంపారు. ఈలోపు గుత్తేదారుతో రోడ్డుపై ఏర్పడిన గోతులకు ప్యాచ్ పనులు చేయించారు. ల్యాబ్ రిపోర్టు రాకముందే గుంతలపై వేసిన తారుకూడా లేచిపోయింది. మరికొన్నిచోట్ల దెబ్బతింది. కొన్నిచోట్ల కుంగిపోయి, నెర్రెలుబారింది. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తేల్చాల్సి ఉంది.. నమూనాలు ల్యాబ్‌కు పంపాం.. నివేదికలు రాగానే తక్షణ చర్యలు చేపడుతాం.. అని చెప్పిన జలవనరుల శాఖ అధికారులు ఇప్పటికీ రోడ్డును బాగుచేసేందుకు ఉపక్రమించలేదు. కళ్లముందే రోడ్డు దెబ్బతిని ఉంటే నాణ్యత పరీక్షల్లో వచ్చే రిపోర్టు నాసిరకం అంటేనే రోడ్డు నిర్మిస్తామని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉంది. ఏడునెలలకే రోడ్డు దెబ్బతింటే..నాణ్యత లోపమని చెప్పేందుకు ఇంతకన్నా సాక్ష్యమేముందో అర్థం కావడంలేదని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

# ఆర్జిత సెలవుల సొమ్ము..అడిగినా ఇవ్వరేమి?




అనంతపురం: ఆర్టీసీ ఉద్యోగులకు హక్కుగా రావాల్సిన సొమ్ము అందుకునేందుకూ ప్రయాసలు పడాల్సి వస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని డ్రైవర్లు, కండెక్టర్లు, మెకానిక్‌లు, సెక్యూరిటీ సిబ్బంది, ఆయా డిపోల పరిధిలో పని చేసే ఉద్యోగులకు అందివ్వాల్సిన ఆర్జిత సెలవుల సొమ్మును ఇవ్వడం లేదు. ప్రతిసారి దరఖాస్తు చేసుకోవాలని చెబుతూ.. వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. సీఎఫ్ఎంఎస్‌లో నమోదు చేసి నాలుగేళ్ల దాటుతున్నా ఉద్యోగులకు రావాల్సిన ఆర్జిత సెలవుల సొమ్ము 2021 నుంచి పైసా ఇవ్వడం లేదు. జాప్యం చేయడంపై ఉద్యోగుల్లో నిరసన వ్యక్తం అవుతోంది. ఇటీవల ఉమ్మడి అనంతపురం జిల్లా డిపోల వద్ద ఆర్టీసీ ఉద్యోగులు ఆందోళన చేపట్టినా ప్రభుత్వంలో కదలిక లేదు. అనంతపురం జిల్లా పరిధిలో ఏడు ఆర్టీసీ డిపోలు ఉన్నాయి. ఆయా డిపోల పరిధిలో మొత్తం 2,155 మంది ఉద్యోగులు ఉన్నారు. అనంతపురం 512, గుత్తి 145, గుంతకల్లు 256, కళ్యాణదుర్గం 315, రాయదుర్గం 249, తాడిపత్రి 406, ఉరవకొండ 272 మంది ఉద్యోగులు ఉన్నారు. ప్రతి ఉద్యోగి సంవత్సరానికి 15 రోజులపాటు ఆర్జిత సెలవులు ఉంటాయి. అనంతపురం జిల్లాలో ఆయా ఆర్టీసీ డిపోల పరిధిలో 1,850 మంది ఉద్యోగులకు ఆర్జిత సెలవులకు సంబంధించిన సొమ్ము అందలేదు. సీఎంఎఫ్ఎంఎస్‌లో నమోదు చేసి ఆయా ఖజానాలకు పంపారు. ఎప్పుడు ఖాతాల్లోకి జమ అవుతుందోనని ఉద్యోగులు నిరీక్షిస్తున్నారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద రమారమి రూ.25 నుంచి రూ.27 కోట్ల వరకు చెల్లించాల్సి ఉందని ఒక అంచనా.. ఆర్జిత సెలవులకు సంబంధించిన సొమ్ము నేరుగా ఉద్యోగుల ఖాతాల్లోకి జమ అవుతుంది. ఆయా డిపోల మేనేజర్లు ద్వారా వాటిని సీఎఫ్ఎంఎస్‌లో అనుసంధానం చేస్తారు. ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకొని ఉద్యోగులకు సొమ్ము అందజేస్తారు. మా పరిధిలో లేని అంశం.

# పాకిస్థాన్‌లో న్యూఇయర్ వేడుకలపై నిషేధం.. ఎందుకంటే..?




ఇస్లామాబాద్: గాజా పై ఇజ్రాయెల్ భీకర దాడుల నేపథ్యంలో పాలస్తీనా ప్రజలకు పాకిస్థాన్ మరోసారి మద్దతు ప్రకటించింది. ఈ క్రమంలోనే గాజా ప్రజలకు సంఘీభావంగా ఈసారి నూతన సంవత్సర వేడుకలు చేసుకోకూడదని నిర్ణయించుకుంది. దేశ ప్రజలనుద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధాని కాకర్ ఈ విషయాన్ని వెల్లడించారు. "పాలస్తీనాలో తీవ్రమైన యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విపత్కర సమయంలో పాలస్తీనా సోదరులు, సోదరీమణులకు సంఘీభావంగా.. ఈ సారి నూతన సంవత్సర సందర్భంగా ఎలాంటి వేడుకలు జరపకుండా నిషేధం విధిస్తున్నాం" అని పాక్ పీఎం తెలిపారు. యుద్ధంతో సతమ తమవుతున్న పాలస్తీనాకు ఇప్పటికే తాము రెండుసార్లు మానవతా సాయం అందించామని, త్వరలోనే మరో విడత పంపిస్తామని తెలిపారు. గత కొంతకాలంగా పాక్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన విషయం తెలిసిందే. అయితే, సాధారణంగా అక్కడ నూతన సంవత్సర వేడుకలను కూడా ఆర్భాటంగా చేయరు. ఒకవేళ చేసినా.. కొన్ని గ్రూప్‌లు బలవంతంగా వాటిని అడ్డుకున్న ఘటనలు గతంలో చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో తాజాగా ప్రధాని ప్రకటన.. పెద్దగా ప్రభావం చూపించకపోయినప్పటికీ.. ఇజ్రాయెల్-గాజా యుద్ధంపై పాక్ వైఖరి మరోసారి స్పష్టమైంది. ఇదిలా ఉండగా.. ఇటీవల ఇజ్రాయెల్-పాలస్తీనా సంక్షోభంపై పాకిస్థాన్ అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. 'రెండు దేశాల విధానం ఇజ్రాయెల్‌కు సమ్మతం కాకపోతే ఏక దేశ విధానమే పరిష్కారంగా కనపడుతోంది. అక్కడే యూదులు, ముస్లింలు, క్రైస్తవులు సమాన హక్కులు పంచుకుంటూ సామరస్యంగా జీవించాలి' అని అల్వీ మాట్లాడినట్లు గతంలో అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. దీనిపై స్వదేశంలోనే తీవ్ర విమర్శలు రావడంతో అధ్యక్షుడి కార్యాలయం మరో ప్రకటనను విడుదల చేయాల్సి వచ్చింది.

## ట్రంప్‌పై మరో రాష్ట్రం వేటు..

# ప్రైమరీలో పోటీ చేయకుండా నిషేధం




పోర్ట్‌లాండ్ (అమెరికా): రెండోసారి అమెరికా అధినేతగా ఎన్నికయ్యేందుకు బరిలోకి దిగిన రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్‌నకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. దేశాధ్యక్షుడి పదవికి ఆయన అనర్హుడని ఇటీవల కొలరాడో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. తాజాగా మరో రాష్ట్రం ఆయనపై వేటు వేసింది. ఈ సారి 'మైన్ ' ప్రైమరీ బ్యాలెట్ పోరు నుంచి ట్రంప్ పేరును తొలగిస్తున్నట్లు ఆ రాష్ట్ర సెక్రటరీ (ప్రధాన ఎన్నికల అధికారి) తాజాగా వెల్లడించారు. కొలరాడో తీర్పుపై రిపబ్లికన్ పార్టీ అమెరికా సుప్రీంకోర్టును ఆశ్రయించిన వేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. కొలరాడో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత.. మైన్ రాష్ట్రంలో ట్రంప్ అభ్యర్థిత్వాన్ని కొందరు సవాల్ చేశారు. వారి అప్పీళ్లను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర సెక్రటరీ షెన్నా బెల్లోస్.. ట్రంప్ పేరును ప్రైమరీ బ్యాలెట్ నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, ఈ ఉత్తర్వులపై ట్రంప్ కోర్టుకెళ్లేందుకు అవకాశం కల్పించారు. అప్పటిదాకా ఆదేశాల అమలును నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీంతో బెల్లోస్ నిర్ణయాన్ని రిపబ్లికన్ పార్టీ.. మైన్ రాష్ట్ర కోర్టుల్లో సవాల్ చేయనుంది. కాగా.. అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి పేరును ఓ ఎన్నికల అధికారి ఇలా బ్యాలెట్ నుంచి తొలగించడం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. 2020 అధ్యక్ష ఎన్నికలో ట్రంప్ ఓడిపోయినప్పుడు బైడెన్‌ను అడ్డుకోవడానికి.. 2021 జనవరి 6న రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులు యూఎస్ క్యాపిటల్ భవనంపై దాడికి దిగారు. వారిని ట్రంప్ సమర్థించారని, హింసను ప్రేరేపించారన్న అభియోగాలపై ఇటీవల కొలరాడో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. దేశాధ్యక్ష పదవికి ఆయన అనర్హుడని తేల్చింది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిని నిర్ణయించే ప్రక్రియలో భాగంగా నిర్వహించే కొలరాడో రాష్ట్ర ప్రైమరీ బ్యాలెట్ పోరులో ఆయన పేరును చేర్చరాదని స్పష్టం చేసింది. అయితే, ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆ రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ అమెరికా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. 2020 నాటి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ కొలరాడోలో ఓడిపోయారు. ఆ రాష్ట్ర ఓట్లు ఈసారి ట్రంప్‌నకు అంతగా అక్కర్లేకపోయినా ఆయన గెలిచి తీరాల్సిన రాష్ట్రాల్లో కూడా కోర్టులు, ఎన్నికల అధికారులు ఆ తీర్పును పాటిస్తే, ఆయన పోటీకి పూర్తిగా దూరమవుతారు. కొలరాడో తీర్పు నేపథ్యంలోనే ఇప్పుడు మైన్ రాష్ట్రంలో ఆయనపై వేటు పడింది. దీంతో ఈ 'అనర్హత' విషయంలో అమెరికా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పుపై ట్రంప్ భవితవ్యం ఆధారపడి ఉంది.

## ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడొద్దు..

# అమెరికాకు కిమ్ స్ట్రాంగ్ వార్నింగ్



అమెరికాతో కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ కొత్త వ్యూహాన్ని అనుసరించారు. అమెరికా ఎత్తుగడలను అడ్డుకునేందుకు యుద్ధ సన్నాహాలను పెంచాలని ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పిలుపునిచ్చారు. అమెరికా ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అలాగే ప్రతీకార చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్తర కొరియా-2024 వ్యూహంపై జరిగిన సమావేశంలో కిమ్ జోంగ్ ఉన్ చేసిన వ్యాఖ్యలు ఉత్తర కొరియా తన అణ్వాయుధాలను ఆధునీకరించడానికి ఆయుధ పరీక్షలను కొనసాగిస్తుందని సూచిస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రభావం ఉత్తర కొరియా వ్యూహంపై ప్రభావం చూపవచ్చని భావిస్తున్నారు. కిమ్ జోంగ్ పార్టీ పూర్తి సమావేశంలో ఉత్తర కొరియాపై చర్యలు తీసుకోవద్దని అమెరికా, దాని మిత్రదేశాలను హెచ్చరించారు. యుద్ధ సన్నాహాలను ముమ్మరం చేయాలని కిమ్ జోంగ్ తన సైన్యానికి పిలుపునిచ్చారు. ఇక్కడ, ఏప్రిల్‌లో జరిగే దక్షిణ కొరియా పార్లమెంటరీ ఎన్నికలు, నవంబర్‌లో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు ఉత్తర కొరియా సైనిక కవ్వింపులు, సైబర్ దాడులకు పాల్పడే అవకాశం ఎక్కువగా ఉందని దక్షిణ కొరియా గూఢచారి సంస్థతెలిపింది. ఉత్తర కొరియా ఇటీవల కొన్ని ప్రధాన కవ్వింపు చర్యలకు పాల్పడిన పలువురిని ఉన్నత స్థానాల్లో నియమించిందని నేషనల్ ఇంటెలిజెన్స్ సర్వీస్ పేర్కొంది. ఉత్తర కొరియా అణు, క్షిపణి పరీక్షలు నిర్వహించిందని తెలిపారు.

# వారికి ఐటీ శాఖ ఫైనల్ వార్నింగ్!




ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలుకు సంబంధించి పన్ను చెల్లింపుదారులను ఆదాయపు పన్ను శాఖ అప్రమత్తం చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గత జూలై 31 లోపు ఐటీ రిటర్న్లు దాఖలు చేయనివారు డిసెంబర్ 31 లోపు ఫైల్ చేయాలని ఆఖరిసారిగా సూచించింది. ఆలస్యమైన లేదా సవరించిన ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్లు ఫైల్ చేయడానికి 2023 డిసెంబర్ 31 వరకు ఐటీ శాఖ అవకాశం కల్పించింది. ఇంక రెండు రోజుల్లో ఈ గడువు ముగుస్తున్న నేపథ్యంలో పన్ను చెల్లింపుదారులను అప్రమత్తం చేస్తూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విటర్)లో ఒక పోస్ట్ చేసింది. ఐటీఆర్ దాఖలు చేయనివారు వెంటనే ఫైల్ చేయాలని ఆఖరిసారిగా సూచించింది. అవసరమైన సమాచారం కోసం వెబ్‌సైట్ లింక్‌ను అందించింది. ఎవరెవరు ఐటీ రిటర్న్లు దాఖలు చేయాలనే దానికి సంబంధించి ఆదాయపు పన్ను శాఖ కొన్ని నిబంధనలు జారీ చేసింది. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కరెంట్ ఖాతాల్లో రూ. కోటి లేదా అంతకంటే ఎక్కువ జమ చేయడం, విదేశాలకు వెళ్లేందుకు రూ.2 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడం, విద్యుత్ బిల్లుల కోసం 1 లక్ష కంటే ఎక్కువ ఖర్చు చేసేవారు కచ్చితంగా ఐటీ రిటర్న్లు ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఎవరైనా నిర్దిష్ట సమయంలోగా ఆదాయపు పన్ను రిటర్న్‌ను ఫైల్ చేయడంలో విఫలమైతే, వారు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139(4) ప్రకారం ఆలస్యంగా రిటర్న్‌ను ఫైల్ చేయవచ్చు. అయితే ఇందు కోసం ప్రత్యేక ఫారం ఉండదు. పన్ను చెల్లింపుదారు నిర్దిష్ట అసెస్‌మెంట్ సంవత్సరానికి నోటిఫై చేసిన ఫారాలనే తప్పనిసరిగా ఉపయోగించాలి. ఆలస్యమైన ఐటీఆర్ కూడా ఫైల్ చేయకపోవడం ప్రతికూల పరిణామాలకు దారి తీయవచ్చు. సెక్షన్ 234 A కింద వడ్డీ విధించడం, సెక్షన్ 234 F కింద రుసుము, 10 A, 10 సెక్షన్ల కింద మినహాయింపులకు అనర్హత వంటి ఎదురుకావచ్చు. దీంతోపాటు చాప్టర్ 6- పార్ట్ సి కింద తగ్గింపులు అందుబాటులో ఉండవు. సెక్షన్ 234- కింద రూ.5,000 (చిన్న పన్ను చెల్లింపుదారులకైతే రూ.1,000) జరిమానా చెల్లించాల్సి వస్తుంది. పెండింగ్‌లో ఉన్న ఆదాయపు పన్ను చెల్లింపులకు సెక్షన్ 234A కింద నెలకు 1 శాతం చొప్పున జరిమానా వడ్డీ వర్తిస్తుంది. ఇక దాఖలు చేసిన ఐటీఆర్‌లు 30 రోజులలోపు వెరిఫై కావడం కూడా చాలా కీలకం. వెరిఫై కాని ఐటీఆర్ ఆదాయపు పన్ను శాఖ పరిగణనలోకి తీసుకోదు. కాబట్టి ఇంకా ఐటీ రిటర్న్లు దాఖలు చేయనివారు వెంటనే ఫైల్ చేయాలని సూచిస్తున్నాం.

## ఒక్కరాత్రిలో 122 క్షిపణులు, 36 డ్రోన్లు!..

# ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా



నూతన సంవత్సరానికి ముందు ఉక్రెయిన్‌ను రష్యా అతిపెద్ద దెబ్బ కొట్టింది. ఫిబ్రవరి 2022లో యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా అతిపెద్ద వైమానిక దాడికి పాల్పడింది. ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఉక్రెయిన్ అధికారుల ప్రకారం, 158 వైమానిక దాడులు జరిగినట్లు తెలిసింది. గత 22 నెలల్లో రష్యా గత రాత్రి అతిపెద్ద వైమానిక దాడి చేసిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ శుక్రవారం తెలిపారు. రష్యా దళాలు రాత్రిపూట ఉక్రెయిన్ లక్ష్యాలపై 122 క్షిపణులు, 36 డ్రోన్‌లను ప్రయోగించాయని, దాదాపు 13 మంది పౌరులు మరణించారని ఆయన చెప్పారు. 22 నెలల క్రితం యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇదే అతిపెద్ద దాడిగా ఉక్రెయిన్ వైమానిక దళం పరిగణిస్తోంది. అయితే పెద్ద సంఖ్యలో ప్రజలు గాయపడ్డారని, చాలా మంది ప్రజలు శిథిలాల కింద చిక్కుకున్నారని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ అంతటా దెబ్బతిన్న భవనాలలో ప్రసూతి ఆసుపత్రి, అపార్ట్మెంట్ బ్లాక్‌లు, పాఠశాలలు ఉన్నాయి. ఇంతకు ముందు 2022 నవంబర్‌లో రష్యా ఇలాంటి దాడి చేసింది. ఆ సమయంలో 96 క్షిపణులతో ఉక్రెయిన్‌పై దాడి జరిగింది. క్రెమ్లిన్ దళాలు బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులతో సహా అనేక రకాల ఆయుధాలను ఉపయోగించాయని జెలెన్స్కీ చెప్పారు. "ఈ రోజు రష్యా తన ఆయుధశాలలో దాదాపు అన్ని రకాల ఆయుధాలను ఉపయోగించింది" అని అధ్యక్షుడు ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ఉక్రెయిన్ వైమానిక దళం 87 క్షిపణులను, 27 డ్రోన్‌లను రాత్రిపూట గాలిలోనే ధ్వంసం చేసిందని ఉక్రెయిన్ మిలటరీ చీఫ్ వాలెరీ జలుజ్నీ తెలిపారు. వైమానిక దళ కమాండర్ మైకోలా ఒలేష్‌చుక్ తన అధికారిక టెలిగ్రామ్ ఛానెల్‌లో ఇలా రాశారు. 'ఫిబ్రవరి 2022లో రష్యా పూర్తి దండయాత్ర తర్వాత అతిపెద్ద వైమానిక దాడి' అని పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చిలో రష్యా జరిపిన దాడిలో 81 క్షిపణులను ప్రయోగించారు. చలి కారణంగా ఈ సమయంలో ఫ్రంట్‌లైన్‌లో పోరాటం చాలా వరకు ఆగిపోయింది. ఈ దాడి గురించి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మాట్లాడుతూ.. 'ఈ రోజు రష్యా తన ఆయుధశాలలో ఉన్న దాదాపు అన్ని రకాల ఆయుధాలను ఉపయోగించింది. కింజల్ క్షిపణి, -300, డ్రోన్లు, వ్యూహాత్మక బాంబర్ % శ-101/-505 క్షిపణులను కూడా ప్రయోగించింది. ఉక్రెయిన్‌పై ప్రయోగించిన చాలా క్షిపణులు కూల్చివేయబడ్డాయి. ఈ దాడిలో ప్రసూతి వార్డు, విద్యా సౌకర్యాలు, షాపింగ్ మాల్, బహుళ అంతస్తుల నివాస భవనాలు, ప్రైవేట్ ఇళ్లు ధ్వంసమయ్యాయని తెలిపారు. జెలెన్స్కీ దీనిని ఉగ్రవాద దాడి అని పిలిచారు. ప్రతీకారం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ దాడి తరువాత ఉక్రెయిన్ శుక్రవారం తన పాశ్చాత్య మిత్రదేశాలను అటువంటి వైమానిక దాడుల నుండి రక్షించుకోవడానికి వాయు రక్షణ కోసం కోరింది. రష్యా నుంచి ఈ దాడి 18 గంటల పాటు కొనసాగింది. ఉక్రేనియన్ అధికారుల ప్రకారం, ఇప్పటికీ చాలా మంది ప్రజలు శిథిలాల కింద చిక్కుకున్నారు. "రష్యన్‌లు జలాంతర్గామి నుంచి ప్రయోగించిన కాలిబర్ క్షిపణిని మినహాయించి దాదాపు అన్ని ఆయుధాలను ప్రయోగించారు" అని ఉక్రేనియన్ వైమానిక దళ ప్రతినిధి యూరి ఇహ్నాట్ తెలిపారు.

## పాకిస్థాన్ ఆర్థిక నమూనా విఫలం..

# మెరుగుపరచకపోతే అంతే అంటున్న వరల్డ్ బ్యాంక్



ప్రపంచ బ్యాంకు తన హోదాను చూపి ప్రపంచం ముందు పాకిస్థాన్‌ను ఇబ్బంది పెట్టింది. పాకిస్థాన్ ఆర్థిక నమూనా విఫలమైందని ప్రపంచ బ్యాంకు స్పష్టంగా చెప్పింది. ఇక్కడ పేదలకు ఏమీ లేదు. అన్ని విధానాలు ధనికులను మరింత సంపన్నులుగా మార్చడానికి రూపొందించబడ్డాయి. పాకిస్థాన్‌లో పేదరికం గణనీయంగా పెరిగింది. దేశాభివృద్ధిపై ప్రభావం చూపి, కొద్ది మందికి మాత్రమే లబ్ధి చేకూర్చే విధానాలను పాకిస్థాన్ మార్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రపంచ బ్యాంకు కంట్రీ డైరెక్టర్ నాజీ బెన్‌హాసిన్‌ను ఉటంకిస్తూ డాన్ వార్తాపత్రిక పేర్కొంది. యుఎన్‌డిపి మ్యాగజైన్ డెవలప్‌మెంట్ అడ్వకేట్ బెన్హాసిన్ పాకిస్తాన్‌లో మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల వల్ల పాకిస్తాన్ తీవ్రంగా ప్రభావితమవుతుందని అన్నారు. వ్యవసాయ రంగం, విద్యుత్ రంగంలో పాకిస్తాన్ తన విధానాలను మెరుగుపరుచుకోవాలని ఆయన నొక్కిచెప్పారు. వ్యవసాయంలో అనేక లోటుపాట్లు, సబ్సిడీలు, మరెన్నో లోపాలను తొలగించాల్సిన అవసరం ఉంది. తద్వారా దేశంలోని చిన్న రైతులు లాభాలు పొందగలరు. అలాగే ఎక్కువ మందిని వ్యవసాయంలోకి వచ్చేలా ప్రోత్సహించవచ్చు. పాకిస్తాన్ పేలవమైన ఆర్థిక నమూనా కారణంగా అది దాని తోటి దేశాల కంటే చాలా వెనుకబడి ఉంది. అధికారం ఉన్నవారు ప్రస్తుత సంక్షోభం సృష్టించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారా.. అవసరమైనది చేస్తారా అనేది ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న అని బెన్హాసిన్ అన్నారు. పాకిస్థాన్‌కు ఉజ్వలమైన, సంపన్నమైన, స్థిరమైన భవిష్యత్తు కోసం కలిసి రావాల్సిన సమయం ఇది. పాకిస్థాన్‌లో పన్ను మినహాయింపులను వెంటనే తగ్గించాలని ఆయన సూచించారు. అలాగే సంపన్నులపై గరిష్టంగా పన్నులు విధించి ఆదాయాన్ని సమకూర్చుకోవాలి. పాకిస్థాన్‌లో వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా చిన్న పరిశ్రమలకు మెరుగైన వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉంది. తద్వారా పాకిస్థాన్‌లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

## కాల్పులు ఆపండని ఆదేశించినా..

# బందీలపై తూటాల వర్షం..!



తమ దేశానికే చెందిన ముగ్గురు బందీల ను శత్రువులుగా పొరబడి ఇజ్రాయెల్ సైన్యం గాజాలో కాల్చి చంపడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఉత్తర గాజాలోని షిజాయా ప్రాంతంలో డిసెంబర్ 15న ఈ ఘటన జరిగింది. దీనికి సంబంధించి ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఆ ప్రాంతంలో బందీలు ఉన్నట్లు నిఘా సమాచారం ఉన్నప్పటికీ.. బలగాలకు తగిన అవగాహన లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని తేలింది. "గాజాలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకరదాడులు( Israel Hamas Conflict) జరుగుతోన్న సమయంలో బిస్లమక్ బ్రిగేడ్ 17వ బెటాలియన్‌కు చెందిన సైనికుడు ముగ్గురు వ్యక్తులపై కాల్పులు జరిపాడు. వారిని హమాస్ సభ్యులుగా భ్రమించి అతడు దాడికి దిగాడు. ఆ కాల్పుల్లో ఇద్దరు మరణించగా.. మూడో వ్యక్తి సమీప భవనంలోకి పారిపోయాడు. వెంటనే కాల్పులు ఆపాలని అక్కడే ఉన్న కమాండర్ సైనికులను ఆదేశించాడు. అలాగే ఆ వ్యక్తి ఎవరనేది గుర్తించాలని చెప్పాడు. ఆ తర్వాత కొద్దిసేపటికి ఆ భవనం నుంచి 'సహాయం చేయండి. వారు నన్ను షూట్ చేస్తున్నారు' అని హిబ్రూ భాషలో అరుపులు వినిపించాయి. దాంతో కాల్పులు నిలిపేయాలని కమాండర్ మరోసారి ఆదేశాలు జారీ చేశాడు. ఆ తర్వాత మూడో వ్యక్తి భవనం నుంచి బయటకు వచ్చాడు. సైన్యం దిశగా వచ్చే ప్రయత్నం చేశాడు. పక్కన ట్యాంక్ నుంచి చప్పుడు వస్తుండటంతో కమాండర్ ఆదేశాలు సైనికులకు వినిపించలేదు. దాంతో అక్కడున్న ఇద్దరు సైనికులు సదరు మూడో బందీపై కాల్పులు జరిపారు" అని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ జరిపిన తుది దర్యాప్తులో వెల్లడైంది. డ్రోన్ ఫుటేజ్ దర్యాప్తు ఆధారంగా గుర్తించిన వివరాల ప్రకారం.. ఆ ముగ్గురు బందీల ఒంటిపై చొక్కాలు లేవు. బలగాలకు దగ్గరగా వస్తున్నప్పుడు వారిలో ఒకరు తెల్ల జెండాను ఊపారు. బలగాలకు వారు సరిగా కనిపించకపోవడమే కాల్పులకు దారితీసిందని తేలింది. తర్వాత ఆ ముగ్గురి మృతదేహాలను గుర్తింపు నిమిత్తం ఇజ్రాయెల్‌కు తరలించారు. కాగా, ఆ భవనం వద్ద డిసెంబర్ 14నే ఆర్మీ డ్రోన్ బందీలను గుర్తించింది.

డిసెంబర్ 15న ఈ ఘటన జరిగింది. బందీలను రక్షించే విషయంలో ఆర్మీ విఫలమైందని ఐడీఎఫ్ చీఫ్ విచారం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే.. ఈ ఘటనకు ముందు డిసెంబర్ 10న షిజాయా ప్రాంతంలో టన్నెల్ షాఫ్ట్ ముందు ఒక నోట్‌ను గుర్తించారు. దానిలో హిబ్రూ భాషలో హెల్ప్ అని రాసి ఉంది. అయితే, ఆ నోట్ పక్కనే హమాస్‌కు చెందిన ఐడీ కార్డు కూడా ఐడీఎఫ్‌కు కనిపించింది.

## పాత వంద రూపాయల

# నోట్లు రద్దవుతున్నాయా?



పాత వంద రూపాయల నోట్లకు సంబంధించి సోషల్ మీడియాలో ఓ పుకారు షికారు చేస్తోంది. ఈ నోట్లు రద్దవుతాయంటూ పోస్టులు కనిపిస్తున్నాయి. పాత నోట్లను మార్చుకునేందుకు ఆర్‌బీఐ గడువు కూడా విధించినట్లు అందులో పేర్కొంటున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'(ట్విటర్)లో ఓ యూజర్ పాత వంద రూపాయల నోట్లు రద్దవుతున్నాయని, 2024 మార్చి 31 వరకు పాత రూ.100 నోట్లను మార్చుకోవాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆదేశించిందని పోస్ట్ చేశారు. ఇది వైరల్‌గా మారింది. ఇదిలా ఉండగా దుకాణదారులు పాత రూ.100 నోటు తీసుకోవడం లేదని హైదరాబాద్‌కు చెందిన మరో యూజర్ పేర్కొన్నారు. ఈ పాత వంద రూపాయల నోట్లకు సంబంధించి ఏమైనా ఆదేశాలు ఉన్నాయా అంటూ ఆర్‌బీఐని ట్యాగ్ చేస్తూ ప్రశ్నించారు. అయితే పాత వంద రూపాయల నోట్లు నిజంగానే రద్దవుతున్నాయా.. ఆర్‌బీఐ అలాంటి ప్రకటనలు ఏమైనా ఇచ్చిందా అని పరిశీలించగా ఇవన్నీ ఫేక్ వార్తలని తేలింది. ఇందులో వాస్తవం లేదని ఆర్‌బీఐ ప్రతినిధి స్పష్టం చేశారు.

# సాకర్ దిగ్గజం కథతో 'వరల్డ్ కప్ డాక్యుమెంటరీ'.. విడుదలయ్యేది ఆ రోజే..!




ఫుట్‌బాల్ మాంత్రికుడు లియోనల్ మెస్సీ సారథిగా అర్జెంటీనాకు ఎన్నో విజయాలు అందించాడు. వాటిలో రెండేండ్ల క్రితం ఖతార్ గడ్డపై ఫిఫా వరల్డ్ కప్ ట్రోఫీని గెలిచిన సందర్భం మాత్రం చాలా ప్రత్యేకం. ఆ రోజుతో సాకర్ దిగ్గజం తన ప్రపంచ కప్ ట్రోఫీ కలను నిజం చేసుకున్నాడు. దాంతో, మెస్సీ వరల్డ్ కప్ ప్రయాణాన్ని యాపిల్ కంపెనీ డాక్యుమెంటరీగా రూపొందించింది. 'మెస్సీస్ వరల్డ్ కప్ జర్నీ : రైజ్ ఆఫ్ ఏ లెజెండ్' పేరుతో చిత్రీకరించిన ఈ డాక్యుమెంటరీ ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి 21న ఈ విడుదల కానుంది.
బలమైన క్రొయేషియాను 3-0తో చిత్తు చేసి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. ఇక ఫైనల్లో మెస్సీ బృందానికి ఫ్రాన్స్ గట్టి పోటీనిచ్చింది. యువ కెరటం ఎంబాపే హ్యాట్రిక్ గోల్స్‌తో ఫ్రాన్స్‌ను గెలిపించినంత పని చేశాడు. ఆఖరికి షూటౌట్‌లో అర్జెంటీనా 4-2తో గెలుపొంది మూడోసారి విశ్వవిజేతగా అవతరించింది.

# కొనసాగుతున్న పాక్ పరాభవాల పరంపర



అంతర్జాతీయ క్రికెట్‌లో పాకిస్తాన్ ఓటముల పరంపర కొనసాగుతోంది. వన్డే వరల్డ్‌కప్‌లో పేలవ ప్రదర్శన అనంతరం ఆస్ట్రేలియాకు వచ్చిన పాకిస్తాన్.. కొత్త సారథి షాన్ మసూద్ (టెస్టులకు) ఆడిన మూడు టెస్టులలోనూ ఓడి క్లీన్ స్వీప్‌ను మూటగట్టుకుంది. అక్కడ్నుంచి నేరుగా న్యూజిలాండ్‌కు వెళ్లి అక్కడా మరో కొత్త సారథి షహీన్ షా అఫ్రిది (టీ20లకు) నేతృత్వంలోనూ ఆ జట్టు రాత మారలేదు. న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా శుక్రవారం ముగిసిన నాలుగో మ్యాచ్‌లోనూ పాక్ చిత్తుగా ఓడింది. గత 14 అంతర్జాతీయ మ్యాచ్‌లలో పాకిస్తాన్‌కు ఇది 12 పరాభవం కాగా.. వరుసగా 8వ ఓటమి కావడం గమనార్హం. తాజా మ్యాచ్‌లో పాక్ నిర్దేశించిన 159 పరుగుల లక్ష్యాన్ని కివీస్.. 18.1 ఓవర్లలో మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. తద్వారా సిరీస్‌లో కివీస్ 4-0 ఆధిక్యం సాధించింది. క్రిస్ట్‌చర్చ్‌లోని హగ్లే ఓవల్ వేదికగా ముగిసిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్.. నిర్ణీత 20 ఓవర్లలో.. 5 వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్.. 63 బంతుల్లో 6 బౌండరీలు, 2 సిక్సర్ల సాయంతో 90 పరుగులు చేశాడు. మిగతా వాళ్లంతా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయారు. స్వల్ప లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ ఆదిలోనే తడబడింది. 20 పరుగులకే ఆ జట్టు మూడు కీలక వికెట్లను కోల్పోయింది. గత మూడు మ్యాచ్‌లలో మెరుపులు మెరిపించిన ఓపెనర్ ఫిన్ అలెన్.. 8 పరుగులకే ఔటయ్యాడు. మరో ఓపెనర్ టిమ్ సీఫర్ట్ డకౌట్ అవగా ఫస్ట్ డౌన్ బ్యాటర్ విల్ యంగ్ (4) సైతం నిరాశపరిచాడు. ఈ మూడు వికెట్లు సారథి అఫ్రిదికే దక్కాయి. అయితే మిడిలార్డర్‌లో కివీస్ నమ్మదగ్గ బ్యాటర్ డారెల్ మిచెల్ (44 బంతుల్లో 72 నాటౌట్, 7 ఫోర్లు, 2 సిక్సర్లు), గ్లెన్ ఫిలిప్స్ (52 బంతుల్లో 70, 5 ఫోర్లు, 3 సిక్సర్లు) నాలుగో వికెట్‌కు అజేయంగా 139 పరుగులు జోడించి కివీస్‌కు గెలుపును అందించారు. ఈ సిరీస్‌లో ఆఖరిదైన టీ20 ఈనెల 21న ఇదే వేదికగా జరుగనుంది.

# కోహ్లీకి బెస్ట్ ఫీల్డర్ అవార్డు



వయసు మీద పడుతున్నకొద్దీ తనలోని ఫిట్‌నెస్ లెవల్స్‌ను నానాటికీ కొత్తగా పరిచయం చేస్తూ యువ ఆటగాళ్లకు సైతం సవాల్ విసురుతున్న ఆటగాడు విరాట్ కోహ్లీ.
ఈ పరుగుల యంత్రం ఫీల్డ్‌లో ఉంటే అక్కడ్నుంచి బంతి అతడిని దాటిపోవడం అసంభవమే. దానికి రెండ్రోజుల క్రితమే అఫ్గానిస్తాన్‌తో బెంగళూరు వేదికగా ముగిసిన మ్యాచ్‌లో విరాట్ ఫీల్డ్‌లో చేసిన విన్యాసాలే సాక్షి. ముఖ్యంగా అఫ్గాన్ బ్యాటింగ్ చేస్తుండగా వాషింగ్టన్ సుందర్ వేసిన బంతిని ఆ జట్టు బ్యాటర్ కరీమ్ జనత్ భారీ షాట్ ఆడగా లాంగాన్‌లో కోహ్లీ గాల్లోకి ఎగిరి ఒంటిచేత్తో బంతిని పట్టి అతడు బౌండరీ లైన్ ఆవల పడ్డా బాల్‌ను మాత్రం ముందుకు విసిరడంతో ఐదు పరుగులు సేవ్ అయ్యాయి. ఈ ప్రదర్శనకు గాను కోహ్లీకి మొన్నటి మ్యాచ్‌లో 'బెస్ట్ ఫీల్డర్ అవార్డు' వరించింది.
బీసీసీఐ తన ఎక్స్ (ట్విటర్) ఖాతాలో ఇందుకు సంబంధించిన వీడియోను పోస్ట్ చేసింది. భారత జట్టు ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్.. కోహ్లీకి 'ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును ప్రకటించాడు. బీసీసీఐ పోస్ట్ చేసిన వీడియోలో దిలీప్.. ఈ సిరీస్‌లో రింకూ సింగ్‌తో పాటు కొంతమంది యువ ఆటగాళ్లు తమలోని అత్యుత్తమ ఫీల్డర్‌ను బయటకు తీసారని కొనియాడాడు. కోహ్లీని విజేతగా ప్రకటించగానే టీమ్ మెంబర్స్ చప్పట్లతో ప్రశంసలు కురిపించారు. అక్కడే కూర్చుని ఉన్న టీమిండియా సారథి రోహిత్ శర్మ.. దిలీప్, కోహ్లీ పేరు అనౌన్స్ చేయగానే ఆనందంతో అతడిని అభినందించాడు.
స్వదేశంలో కొద్దిరోజుల క్రితమే ముగిసిన వన్డే వరల్డ్ కప్ సందర్భంగా టీమిండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్.. 'బెస్ట్ ఫీల్డర్ అవార్డు' విధానాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కాన్సెప్ట్ బాగా సక్సెస్ అయింది. ఆటగాళ్ల మధ్య సంబంధాలను ఇది మరింత బలోపేతం చేసింది. వరల్డ్ కప్‌లో రవీంద్ర జడేజా, కోహ్లీ, రోహిత్ శర్మ, కెఎల్ రాహుల్ వంటి స్టార్ ప్లేయర్లు ఈ అవార్డును అందుకున్నారు. ఇక మూడో టీ20 మ్యాచ్ విషయానికొస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 212 పరుగుల భారీ స్కోరు చేసింది. రోహిత్ శర్మ సెంచరీ (121) చేయగా రింకూ సింగ్ (69) రాణించారు. అనంతరం అఫ్గాన్ కూడా 20 ఓవర్లలో 212 పరుగులు చేయడంతో స్కోర్లు సమమయ్యాయి. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. సూపర్ ఓవర్‌లో మొదట అఫ్గాన్ 16 పరుగులు చేయగా భారత్ కూడా అన్నే పరుగులు చేసింది. తద్వారా రెండో సూపర్ ఓవర్ నిర్వహించారు. ఈ సారి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 11 రన్స్ చేయగా అఫ్గాన్ ఒక్క పరుగు మాత్రమే చేసి రెండు వికెట్లు కోల్పోవడంతో భారత్ ఘనవిజయం సాధించింది.

# హెల్మెట్‌కు తాకిన బంతి.. రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన ఖవాజా




ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా గాయపడ్డాడు. వెస్టిండీస్ పేసర్ షమర్ జోసెఫ్ బౌలింగ్‌లో షార్ట్ పిచ్ బంతి అతడి హెల్మెట్‌కు బలంగా తాకింది.
దాంతో, బ్యాట్ కింద పడేసిన ఖవాజా నొప్పితో విలవిలలాడాడు. దాంతో పరుగెత్తుకొచ్చిన ఫిజియో ఖవాజాకు కంకషన్ టెస్ట్ నిర్వహించాడు. అయితే.. అంతా బాగుందని చెప్పిన ఈ స్టార్ ఓపెనర్ బ్యాటింగ్ చేసేందుకు సిద్ధంగా లేనని చెప్పడంతో అతడిని రిటైర్డ్ హర్ట్‌గా ప్రకటించారు.
అయితే.. మైదానం వీడుతున్న సమయంలో నోట్లోంచి రక్తం వచ్చింది. దాంతో, ఆసీస్ వైద్య బృందం అతడికి వెంటనే స్కానింగ్ పరీక్షలు చేయించింది. అయితే దవడ ఎముక విరిగిన ఆనవాళ్లు లేకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.
ఖవాజాకు దవడ ఎముక విరగలేదు. అయితే.. కంకషన్ లక్షణాలు ఏమైనా కనిపిస్తాయేమో అనే ఉద్దేశంతో అతడిని వైద్యుల పర్యవేక్షణలో ఉంచాం. బ్రిస్బేన్‌లో జరిగే రెండు టెస్టుకు ముందు అతడికి ఓసారి ఎన్ ఆర్ ఎంఐ ఇన్యూరెన్స్ టెస్టు చేస్తాం అని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటన విడుదల చేసింది. ఖవాజా గాయంపై కెప్టెన్ కమిన్స్ స్పందిస్తూ.. చూస్తుంటే ఖవాజా బాగానే ఉన్నాడనిపిస్తోంది. కాకపోతే దవడ నొప్పి ఉండొచ్చు అని అన్నాడు. జనవరి 25 నుంచి రెండో టెస్టు షురూ కానుంది. ఆలోపు ఖవాజా కోలుకుంటాడా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.
తొలి ఇన్నింగ్స్‌లో 188 పరుగులకే ఆలౌట్ అయిన బ్రాత్‌వైట్ సేన రెండో ఇన్నింగ్స్‌లో కనీస పోరాటం చేయలేదు. టాప్ ఆటగాళ్లు మరోసారి విఫలమవ్వడంతో మరీ దారుణంగా 120 పరుగులకే ఆలౌటయ్యింది. హేజిల్‌వుడ్ ధాటికి అందరూ చేతులెత్తేయగా.. కిర్క్ మెకంజీ(26), జస్టిన్ గ్రేవ్స్(24) మాత్రమే రాణించారు.
రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ నిర్దేశించిన 26 పరుగుల లక్ష్యం చిన్నదే కావడంతో ఖవాజా(9), స్టీవ్ స్మిత్(11 నాటౌట్) ధనాధన్ ఆడారు. 7వ ఓవర్‌కే ఇరుజట్ల స్కోర్లు సమం అయ్యాయి. ఆ ఓవర్‌లో జోసెఫ్ వేసిన బౌన్సర్ హెల్మెట్‌కు తగలడంతో ఖవాజా రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. ఆ తర్వాత వచ్చిన లబూషేన్(1 నాటౌట్) సింగిల్ తీసి జట్టును గెలిపించాడు. దాంతో, ఆసీస్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

# టీ20 లీగ్‌లో ఘోర పరాభవం..

## కెప్టెన్సీ వదిలేసిన మ్యాక్స్‌వెల్



ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ టీ20 లీగ్ కెప్టెన్‌గా వైదొలిగాడు. బిగ్‌బాష్ లీగ్ లో ఐదుసార్లు మెల్‌బోర్న్ స్టార్స్‌ను నడిపించిన మ్యాక్సీ సారథిగా తప్పుకున్నాడు. బీబీఎల్ 2023-24లో మాక్స్‌వెల్ సారథ్యంలోని మెల్‌బోర్న్ చెత్త ఆటతో నిరాశపరిచింది. 10 మ్యాచుల్లో కేవలం నాలుగే విజయాలతో ప్లే ఆఫ్స్ నుంచి నిష్క్రమించింది. దాంతో, జట్టు వైఫల్యానికి బాధ్యత వహిస్తూ మ్యాక్సీ సారథిగా తప్పుకున్నాడు. హొబర్ట్ హరికేన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మెల్‌బోర్న్ జట్టు 7 రన్స్ తేడాతో ఓడిపోయింది. హరికేన్స్ జట్టు నిర్దేశించిన 188 పరుగుల ఛేదనలో మ్యాక్స్‌వెల్ సేన 180 రన్స్‌కే పరిమితమైంది. దాంతో, మ్యాచ్ తర్వాత తాను కెప్టెన్సీ వదిలేస్తున్న విషయాన్ని మ్యాక్స్‌వెల్ జట్టు సభ్యులకు తెలియజేశాడు.
'తొలి రెండు సంవత్సరాలు అద్భుతంగా ఆడి ఫైనల్‌కు వెళ్లాం. కానీ, ఆఖరి మెట్టుపై బోల్తా పడ్డాం. గత నాలుగు సీజన్లలో ఒక్కసారి ఫైనల్‌కు చేరకపోవడం చికాకుగా అనిపించింది. జట్టులో అందరూటాప్ క్లాస్ ఆటగాళ్లే ఉన్నారని నా నమ్మకం. అయితే.. గాయాల కారణంగా కొందర్నీ రీ ప్లేస్ చేయాల్సి వచ్చింది. గెలవాల్సిన మ్యాచ్‌లో ప్రత్యర్థికి చాన్స్ ఇవ్వడం క్రికెట్‌లో ఎప్పుడు చేయొద్దు. మాకు మేముగా ఈ పరిస్థితి తెచ్చుకున్నాం' అని మ్యాక్స్‌వెల్ తెలిపాడు.
బిగ్‌బాష్ లీగ్‌లో సారథిగా మ్యాక్స్‌వెల్‌కు మంచి రికార్డు ఉంది. మెల్‌బోర్న్ స్టార్స్‌ను ఈ ఆల్‌రౌండర్ రెండుసార్లు బీబీఎల్ ఫైనల్‌కు తీసుకెళ్లాడు. అ యితే.. ఆ రెండు పర్యాయాలు రన్నరప్‌తోనే సరిపెట్టుకుంది. 2018-19 ఫైనల్లో మెల్‌బోర్న్ రెనెగ్రేడ్స్, 2019-20 ఎడిషన్‌లో సిడ్నీ సిక్సర్స్ ట్రోఫీని ఎగరేసుకుపోయాయి.

# న్యూజిలాండ్ క్రికెట్‌లో కరోనా కలకలం



న్యూజిలాండ్ క్రికెట్‌లో కరోనా కలకలం సృష్టిస్తోంది. ఇప్పటికే ఆల్‌రౌండర్ మిచెల్ శాంట్నర్ కరోనా బారిన పడగా..
తాజాగా విధ్వంసక ఓపెనర్ డెవాన్ కాన్వే కు కోవిడ్-19 పాజిటివ్ వచ్చింది. వెంటనే అప్రమత్తమైన మేనేజ్‌మెంట్ కాన్వేను ఐసోలేషన్‌లో ఉంచింది. దాంతో, పాకిస్థాన్‌తో జరిగే నాలుగో టీ20 మ్యాచ్‌కు కాన్వే స్థానంలో చాడ్ బోవెస్‌ను ఎంపిక చేశారు.
ఈ విషయాన్ని న్యూజిలాండ్ క్రికెట్ సోషల్‌మీడియా ద్వారా వెల్లడించింది. 'కరోనా కారణంగా పాకిస్థాన్‌తో జరిగే నాలుగో టీ20 మ్యాచ్‌కు కాన్వే దూరం కానున్నాడు. గురువారం అతడికి పాజిటివ్ రావడంతో క్రిస్ట్‌చర్చ్‌లో జట్టు బస చేసిన హోటల్‌లో ఈ స్టార్ ఓపెనర్ విశ్రాంతి తీసుకోనున్నాడు. కాంటెర్‌బరీ కింగ్స్ బ్యాటర్ చాడ్ బోవేస్ జట్టుతో కలువనున్నాడు' అని పోస్ట్‌లో తెలిపింది.
అంతేకాదు ఆ జట్టు బౌలింగ్ కోచ్ ఆంద్రే ఆడమ్ కూడా కరోనా బారిన పడ్డాడని న్యూజిలాండ్ బోర్డు చెప్పింది. అతడి స్థానంలో కాంటెన్‌బరీ మెన్స్ డెవలప్‌మెంట్ కోచ్ బ్రెండన్ డంకెర్స్ జట్టుతో కలుస్తాడని తెలిపింది. స్వదేశంలో పాకిస్థాన్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో కివీస్ అదరగొడుతోంది. ఇప్పటికే మూడు మ్యాచుల్లో గెలుపొందిన బ్లాక్‌క్యాప్స్ 3-0తో ఆధిక్యంలో ఉంది. శుక్రవారం క్రిస్ట్‌చర్చ్‌లోని హగ్లే ఓవల్ స్టేడియంలో నాలుగో టీ20 జరుగనుంది. వరుస పరాజయాలతో డీలా పడిన పాక్ ఈ మ్యాచ్‌లో గెలిచి పరువు కాపాడుకోవాలనే పట్టుదలతో ఉంది. ఒకవేళ ఈ మ్యాచ్‌లో కివీస్‌ను ఓడిస్తే.. పాకిస్థాన్ సారథి షాహీన్ అఫ్రిది కెప్టెన్‌గా బోణీ కొడతాడు. ఇదే వేదికపై జనవరి 21న ఐదో టీ20 నిర్వహించనున్నారు.

# శ్రీలంకకు జట్టుకు కొత్త కోచ్‌లు




వన్డే ప్రపంచ కప్ వైఫల్యంతో మేల్కొన్న శ్రీలంక బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. టీమిండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్‌ను ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా, దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ జాంటీ రోడ్స్ ను ఫీల్డింగ్ కన్సల్టెంట్‌గా నియమించింది.
టీ20 వరల్డ్ కప్‌ను దృష్టిలో పెట్టుకొని జనవరి 16న శ్రీలంక క్రికెట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశమైంది.
ఈ సందర్భంగా అనుభవజ్ఞులైన కొత్త కోచ్‌లను నియమించాలని కమిటీ తీర్మానించింది. దాంతో, కోచ్‌లుగా సుదీర్ఘ అనుభవంతో పాటు మెరుగైన రికార్డు ఉన్న ఈ ఇద్దరినీ లంక బోర్డు సెలెక్ట్ చేసింది. అంతేకాదు మాజీ ఫిజియోథెరపిస్ట్ అలెక్స్ కౌంటౌరీని మళ్లీ తీసుకుంది. భరత్, రోడ్స్, అలెక్స్‌లు త్వరలోనే విధుల్లో చేరనున్నారు.
భారత జట్టు మాజీ క్రికెటర్ అయిన భరత్ అరుణ్‌కు కోచ్‌గా మంచి రికార్డు ఉంది. రవిశాస్త్రి కోరిక మేరకు టీమిండియా బౌలింగ్ కోచ్‌గా ఎంపికైన భరత్ అనతికాలంలోనే జట్టుపై తన ముద్ర వేశాడు. 2014 నుంచి 2019 వరకూ ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా సేవలందించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు కోచ్‌గా పనిచేసిన అనుభవం కూడా భరత్‌కు ఉంది.
మరోవైపు మెరుపు ఫీల్డింగ్‌తో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన జాంటీ రోడ్స్ ఫీల్డింగ్ కోచ్‌గా ఎంతో పాపులర్. ప్రస్తుతం రోడ్స్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ఫీల్డింగ్ కన్సల్టెంట్‌గా ఉన్నాడు. అంతేకాదు దర్బన్‌కు చెందిన సూపర్ జెయింట్స్ జట్టుకు కూడా కోచ్‌గా సేవలందిస్తున్నాడు.

# రాకెట్ పట్టకపోయింటే.. బాక్సర్ అయ్యేదాన్ని



ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో డిఫెండింగ్ చాంపియన్ అరీనా సబలెంక జైత్రయాత్ర కొనసాగిస్తోంది. తొలి రౌండ్ నుంచి ధాటిగా ఆడుతున్న ఈ బెలారస్ ప్లేయర్ అలవోకగా నాలుగో రౌండ్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన పోరులో ఉక్రెయిన్‌కు చెందిన లెసియా త్సురెంకోను వరుస సెట్లలో చిత్తుగా ఓడించింది.
లెసియాతో మ్యాచ్ అనంతరం కోర్టు ఇంటర్వ్యూలో సబలెంక ఆసక్తికర విషయం వెల్లడించింది. 'ఒకవేళ రాకెట్ పట్టకపోయి ఉంటే కచ్చితంగా బాక్సర్ అయ్యేదాన్ని. టెన్నిస్ తర్వాత బాక్సింగ్ తప్పించి వేరే ఏ ఆట నా మనుసులో లేదు' అని చెప్పింది. తర్వాతి రౌండ్‌లో ఆమె అమెరికాకు చెందిన అమంద అనిసిమోవ తో తలపడనుంది.

# ఇంగ్లండ్‌పై వరుస సెంచరీలతో విరుచుకుపడిన ఆర్సీబీ ప్లేయర్

ఓ ప్రాక్టీస్ మ్యాచ్, మూడు అనధికారిక టెస్ట్ మ్యాచ్‌ల కోసం ఇంగ్లండ్ లయన్స్ జట్టు భారత్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో లయన్స్.. భారత్-ఏ జట్టుతో తలపడుతుంది.
పర్యటనలో రెండు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ పూర్తి కాగా (డ్రా).. ప్రస్తుతం తొలి అనధికారిక టెస్ట్ జరుగుతుంది. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ ఏ ఇంగ్లండ్ లయన్స్ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు 338 పరుగులు వెనుకపడి ఉంది.
వరుస సెంచరీలతో విరుచుకుపడిన పాటిదార్..
ఇంగ్లండ్ లయన్స్‌తో సిరీస్‌లో భారత ఏ ఆటగాడు, ఐపీఎల్‌లో ఆర్సీబీ ప్లేయర్ రజత్ పాటిదార్ వరుస శతకాలతో విరుచుకుపడ్డాడు. ప్రాక్టీస్ మ్యాచ్‌లో లయన్స్‌పై 141 బంతుల్లో 18 ఫోర్లు, సిక్సర్ సాయంతో 111 పరుగులు చేసిన పాటిదార్.. ప్రస్తుతం జరుగుతున్న తొలి అనధికారిక టెస్ట్‌లో 132 బంతుల్లో 18 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో అజేయమైన విధ్వంసకర శతకం (140) బాదాడు.
ఈ మ్యాచ్‌లో వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన పాటిదార్.. సహచరులు అభిమన్యు ఈశ్వరన్ (4), సాయి సుదర్శన్(0), సర్ఫరాజ్ ఖాన్ (4), ప్రదోష్ పాల్ (0), శ్రీకర్ భరత్ (15), మానవ్ సుతార్ (0), పుల్కిత్ నారంగ్ (18) విఫలమైనా ఒక్కడే భారత్‌కు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. తుషార్ దేశ్‌పాండే (23) సహకారంతో కష్టాల్లో (95/7) ఉన్న జట్టును ఆదుకున్నాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ ఏ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. పాటిదార్‌కు జతగా నవదీప్ సైనీ (3) క్రీజ్‌లో ఉన్నాడు.



అంతకుముందు ఇంగ్లండ్ లయన్స్ తొలి ఇన్నింగ్స్‌ను 553 పరుగుల వద్ద డిక్లేర్ (8 వికెట్ల నష్టానికి) చేసింది. జెన్నింగ్స్ (154), జోష్ బోహన్నన్ (125) శతకాలతో సత్తా చాటగా.. అలెక్స్ లీస్ (73), మౌస్లీ (68), జాక్ కార్సన్ (53) అర్ధసెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్ 4 వికెట్లు పడగొట్టగా.. విద్వత్ కావేరప్ప 2, సైనీ ఓ వికెట్ దక్కించుకున్నాడు.
ఇదిలా ఉంటే, ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లండ్ క్రికెట్ జట్టు భారత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. తొలి టెస్ట్ మ్యాచ్ హైదరాబాద్ వేదికగా జనవరి 25 నుంచి మొదలవుతుంది. తొలి రెండు టెస్టుల కోసం భారత జట్టును ఇదివరకే ప్రకటించారు. అందులో పాటిదార్‌కు చోటు దక్కలేదు. తర్వాతి మూడు టెస్ట్‌ల కోసం ప్రకటించే జట్టులో పాటిదార్ చోటు ఆశిస్తున్నాడు.
ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్ట్‌లకు భారత జట్టు..
రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్‌కీపర్), కేఎస్ భరత్ (వికెట్‌కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్‌కీపర్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మొహమ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్, ఆవేశ్ ఖాన్

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**